

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 130 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 6 మార్చి 2025 | వెల : 4/-

- ఇక తెలంగాణలో ఆమె చెప్పిందే రూల్
- అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో భేటీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు
- పదేళ్లు పార్టీలో ఉన్నవారి లిస్ట్ కోరిన ఇన్‌చార్జ్ మీనాక్షి. మొదటి నుంచి పార్టీలో ఉన్నవారికే ప్రాధాన్యత

# మీనాక్షి మార్క్





*తెలంగాణ ఏఐసీసీ ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ ఇటీవల బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే. గాంధీభవన్‌లో అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో ఇవాళ ఆమె భేటీ అయ్యారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. భేటీలో రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యమైన అంశాల గురించి మీనాక్షి నటరాజన్ పార్టీ నేతలతో చర్చించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తమ పనితీరు నివేదకలను ఏఐసీ?సీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పార్టీ నేతలకు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలాంటి నివేదికలు ఇవ్వకపోయినా ఎవరి పనితీరు ఏంటి అని..? తనకు తెలుసునని చెప్పారు. పని చేస్తుంది ఎవరు..? యాక్టింగ్ చేస్తుంది ఎవరు..? అనేది కూడా తనకు తెలుసని అన్నారు. కీలక నేతలు పార్టీ కోసం సమయం ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేశారు.పార్టీలో ఏం నడుస్తున్నా.. అంతర్గత విషయాలు బయట చర్చ చేయొద్దని హెచ్చరించారు.*

**హైదరాబాద్**

ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పనితీరుపై సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునేందుకు గాంధీభవన్‌లో 4వ తేదీ నుంచి సమీక్షలు నిర్వహించారు. తొలుత మంగళవారం మెదక్, మల్కాజిగిరి పూర్తి చేయగా రెండో రోజు బుధవారం కరీంనగర్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలందరితో సమీక్షించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని - మిగతా3లో

## చంద్రబాబు మనుషులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు

- రేవంత్ రెడ్డికి చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు
- చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు
- ఏపీకి పని చేసిన వ్యక్తిని తెలంగాణకు నియమిస్తే న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్న
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అన్న హరీశ్ రావు
- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగితే రంగనాయకసాగర్‌లోకి నీరు ఎలా వచ్చిందని ప్రశ్న



**సిద్దిపేట**

చంద్రబాబునాయుడి చేతికింది మనుషులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదారులుగా నియమించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ రాష్ట్రానికి నీటి పారుదల కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని ఈరోజు తెలంగాణకు సలహాదారుగా నియమిస్తే మనకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆయన సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయకసాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. - మిగతా3లో



## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..

- స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు
- లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది.
- కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు.
- ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు

## ప్రతిపక్షం కమలమేనా?

- బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా?
- బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా?
- కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు.
- ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు
- తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు
- ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట.




**హైదరాబాద్**

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి? బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా? అవుననే సంకేతాలు ఆ పార్టీ నేతల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాదాపుగా వెలువడ్డాయి. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌ఖుషీగా ఉన్నారు. బీజేపీ గెలుపు తర్వాత మీడియా - మిగతా3లో

## మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు

- కుంభకోణం రూ.64 కోట్లు..
- దర్యాప్తుకు రూ.250 కోట్లు..
- బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు
- దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం
- తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు



## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు

- కొండా సురేఖకు సోనియా గాంధీ లేఖ..
- 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక సురేఖ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం
- మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీయమంటూ మంత్రికి సోనియా లేఖ
- తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు



# దిగొచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**న్యూయార్క్ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ అమెరికాతో ఖనిజాల, భద్రతా ఒప్పందంపై సంతకం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బలమైన నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శుక్రవారం శ్వేతసౌధంలో ట్రంప్‌తో తన సమావేశం నిరాశపరిచిందని వోలోడిమిర్ జెలెన్‌స్కీ అంగీకరించారు. అయితే ఆయన మరోసారి ఉక్రెయిన్ పట్ల తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ జావెలిన్ క్షిపణులను ఇచ్చినందుకు ట్రంప్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సరైన సమయమని, పరిస్థితులను చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉక్రెయిన్ శాంతి కోస తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించాలనుకుంటున్నట్లు వోలోడిమిర్ జెలెన్‌స్కీ ఒక ప్రకటనలో తెలిపారు. 'మనలో ఎవరూ అంతులేని యుద్ధాన్ని కోరుకోరు. శాశ్వతంగా శాంతిని తీసుకురావడానికి ఉక్రెయిన్ త్వరలో చర్చలకు కూర్చోవడానికి సిద్ధంగా ఉంది. శత్రుత్వానికి ముగింపు పలికేందుకు సత్వర చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. మొదటి దశలో ఖైదీల విడుదల, వైమానిక దాడులను ఆపేందుకు కాల్పుల విరమణ ఉంటుంది. రష్యా కూడా అదే పని చేస్తే యుద్ధాన్ని చల్లార్చవచ్చు. తదుపరి చర్యల కోసం వేగంగా పనిచేయాలని మేం కోరుకుంటున్నాం. బలమైన తుది ఒప్పందాన్ని అంగీకరించడానికి యూఎస్‌తో కలిసి పనిచేస్తాం.' అని చెప్పారు.వోలోడిమిర్ జెలెన్‌స్కీ అమెరికా మద్దతును ప్రశంసించారు. ఉక్రెయిన్ సార్వభౌమత్వం, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి యూఎస్ ఎంత దోహదం చేసిందో మేం నిజంగా అభినందిస్తున్నామన్నారు. అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్‌కు జావెలిన్ క్షిపణులను అందించినప్పుడు పరిస్థితులు మారిన క్షణాన్ని మనం మర్చిపోలేమన్నారు.వోలోడిమిర్ జెలెన్‌స్కీ ఖనిజ, భద్రతా ఒప్పందం గురించి మాట్లాడుతూ.. 'ఉక్రెయిన్ ఏ సమయంలోనైనా, ఏ సౌకర్యవంతమైన ఫార్మాట్లోనైనా దానిపై సంతకం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ఒప్పందాన్ని మరింత భద్రత, దృఢమైన భద్రతా హామీల దిశగా ఒక అడుగుగా మేం భావిస్తున్నాం. ఇది సమర్థవంతంగా పనిచేస్తుందని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.' అని చెప్పారు.అయితే సైనికపరంగా ఉక్రెయిన్‌కు వెళ్లాల్సిన సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. తనతో చర్చలు విఫలమైన తర్వాత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే దీని తర్వాత కొన్ని గంటల్లోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ దిగివచ్చారు. తమ దేశంలో ఖనిజాలు తవ్వుకునేందుకు ఒప్పందానికి సిద్ధమేనని చెప్పారు.

# మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు..




బోఫోర్స్ ముడుపుల కుంభకోణం దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం చేసింది. బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు కానుంది. ఈ కుంభకోణంలో కీలక సమాచారం సేకరించేందుకు సీబీఐ అమెరికన్ ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ మైఖేల్ హెర్ష్‌మన్‌ను గతంలోనే అభ్యర్థించగా అతడు సానుకూలంగా స్పందించాడు. అనంతరం దీనికి సంబంధించి సీబీఐ అమెరికా అధికారులకు పలుమార్లు లేఖలు పంపినా స్పందన రాలేదు. తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇటీవల భారత హోంశాఖ నుంచి అమెరికాకు న్యాయపరమైన అభ్యర్థన లేఖ (లెటర్ రొటేటరీ) పంపేందుకు సీబీఐకి అనుమతి లభించింది. 1980ల నాటి బోఫోర్స్ కుంభకోణం అప్పట్లో దేశంలో అతిపెద్ద సంచలనం. తరచూ దేశ రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. 39 సంవత్సరాల క్రితం జరిగిన ఈ దర్యాప్తు ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతూనే ఉంది. అయితే, తాజాగా ఈ కేసు మళ్లీ వార్తల్లోకెక్కింది. 2017లో ఫెయిర్‌ఫాక్స్ గ్రూప్ చీఫ్ మైఖేల్ హెర్ష్‌మన్ భారతదేశాన్ని సందర్శించినపుడు బోఫోర్స్ కుంభకోణంపై కీలక సమాచారం వెల్లడించారు. విదేశాల్లోని భారతీయులు కరెన్సీ నియంత్రణ చట్టాలను ఉల్లంఘించడంతో.. మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేయడానికి 1986లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తనను నియమించిందని మైఖేల్ హెర్ష్‌మన్ పేర్కొన్నారు. అప్పటి కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవంం%) ప్రభుత్వం ఈ కుంభకోణం దర్యాప్తును పక్కదారి పట్టించిందని.. బోఫోర్స్ కేసుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సీబీఐతో పంచుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మైఖేల్ హెర్ష్‌మన్ ఆరోపణల ఆధారంగా సీబీఐ తిరిగి ఈ కేసు దర్యాప్తు చేపట్టింది.

**దేశ రాజకీయాల్లో కలకలం రేపిన బోఫోర్స్..**

బోఫోర్స్ కుంభకోణం 1980లలో వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో కేంద్రంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నారు. ఈ కుంభకోణం బయటపడిన తర్వాత రాజకీయంగా తీవ్ర కలకలం చెలరేగింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీడిష్ కంపెనీ బోఫోర్స్‌తో 400 155 ఎం.ఎం. హోవిట్జర్ తుపాకుల కోసం రూ.1,437 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో రూ.64 కోట్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కుంభకోణం రూ.64 కోట్లు అయితే దర్యాప్తుకే రూ.250 కోట్లు ఖర్చు చేసింది కేంద్ర దర్యాప్తు సంస్థ. అయినా, ఈ కేసులో లంచాలు చెల్లించినట్లు నిరూపించలేకపోవడంతో.. 2004లో ఢిల్లీ హైకోర్టు తన తీర్పులలో ఒకదానిలో బోఫోర్స్ కేసులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. ఈ ఒప్పందంలో మధ్యవర్తి ఒట్టావియో క్వాట్రోచీని కూడా 2011లో కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. 2018లో సీబీఐ ఈ తీర్పులను సుప్రీంలో సవాల్ చేయగా తిరస్కరించింది. కాగా, అజయ్ అగర్వాల్ అనే న్యాయవాది 2005లో వేసిన పిటిషన్‌పై దర్యాప్తు సాగుతూ ఉంది.జ

# ట్రంప్‌ను మించిన సెక్యూరిటీతో ధ్యాన కేంద్రానికి కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల బహిరంగంగా ఎక్కువగా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన పంజాబ్ రాష్ట్రం హోషియార్‌పూర్‌లోని "విపశ్యన" ధ్యాన్య కేంద్రంలో బుధవారం నుంచి పదిరోజులు పాటు పాల్గొంటున్నారు. తాజాగా ఆయన 'విపశ్యన' ట్రిప్ సైతం రాజకీయ విమర్శలకు దారితీసింది. చుట్టూ కంచుకోట లాంటి భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఆయన ధ్యాన కేంద్రానికి వెళ్లడం ఈ విమర్శలకు కారణమైంది. సామాన్యుడనని చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ అసలు రూపం మరోసారి బయటపడిందంటూ దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి.

**ట్రంప్‌ను మించిపోయారు**

కేజ్రీవాల్ ట్రిప్ కోసం ఏర్పాటు చేసిన భారీ భద్రతపై ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చురకలు వేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ భద్రతతో కేజ్రీవాల్ భద్రతను పోల్చారు. "వీఐపీ సంస్కృతి అంటూ యావత్ ప్రపంచాన్ని ఆడిపోసుకున్న కేజ్రీవాల్ ఈరోజు డొనాల్డ్ ట్రంప్‌కు మించి సెక్యూరిటీ కవర్‌తో తిరిగుతున్నారు" అంటూ ఆమె ట్వీట్ చేశారు.

**వీఐపీ మహారాజా**

కేజ్రీవాల్ 'వీఐపీ మహరాజా'లా తిరుగుతున్నారంటూ బీజేపీ నేత, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సర్సా వ్యాఖ్యానించారు. ఒకప్పుడు వేగనార్‌లో తిరుగుతూ సాధారణ వ్యక్తిలా నటించిన కేజ్రీవాల్ ఇప్పుడు విపస్యనా ధ్యానకేంద్రానికి భారీ మందీమార్బలంతో వెళ్లడాన్ని ప్రశ్నించారు. ఆయన కాన్వాయ్‌లో బుల్లెట ్ప్రూఫ్ ల్యాండ్ క్రూయిజర్, 100 మందికి పైగా పంజాబ్ పోలీసు కమెండోలు, జామర్లు, అంబులెన్సులు ఉన్నాయి. ఇదంతా విపాస్యనా కేంద్రానికి ధ్యానం కోసం వెళ్లేందుకు వీఐపీ మహరాజా ట్రీట్‌మెంట్. ఆప్ అసలు రూపం ఏమిటో బయటపడింది. వంచన, హిపోక్రసీ మరోసారి వెల్లడైంది.. అని అన్నారు.

**వంతపాడిన కాంగ్రెస్**

కేజ్రీవాల్ వీఐపీ కల్చర్‌పై కాంగ్రెస్ పార్టీ సైతం విమర్శలు గుప్పించారు. కేజ్రీవాల్ అధికార దాహం గురించి తాను పదేళ్లుగా చెబుతూనే ఉన్నానని, నిరాడంబరత అనేది కేవలం ఒక నాటకమని, అధికారంలోకి వచ్చాక ఆయన విలాసాలకు అంతుండదని కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ అన్నారు. మెడిటేషన్ సెంటర్‌కు 100 వాహనాలతో కూడిన కాన్వాయ్‌లో కేజ్రీవాల్ వెళ్లడాన్ని ఆయన నిలదీశారు. కాగా, కేజ్రీవాల్ తన భార్య సునీతతో కలిసి ఈనెల 15 వరకూ ధ్యాన కేంద్రంలో ఉంటారు.

## కుటుంబం తలరాత మార్చిన 'కుంభమేళా'..

## 30 కోట్లు సంపాదన

**లక్నో:** ఇటీవల ముగిసిన మహాకుంభమేళా నిర్వహణపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న వేళ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దీటుగా బదులిచ్చారు. పడవలు నడిపే కుటుంబాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని సమాజ్‌వాదీ పార్టీ చేసిన విమర్శకు రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో సీఎం యోగి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎం యోగి మాట్లాడుతూ..'45 రోజులపాటు కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన సనాతన ఆధ్యాత్మిక వైభవం మహాకుంభ్‌మేళా. ప్రయాగ్‌రాజ్‌లో ఒక కుటుంబం విజయగాథ చెప్తా. ఆ కుటుంబానికి 130 పడవలు ఉన్నాయి. 45 రోజుల కుంభమేళా రోజుల్లో ఈ కుటుంబం ఏకంగా రూ.30 కోట్ల లాభాలను కళ్లజూసింది. అంటే ఒక్కో బోటు రూ.23 లక్షల లాభాల తెచ్చింది. రోజుల లెక్కన చూస్తే ఒక్కో బోటు నుంచి రోజుకు రూ.50,000 నుంచి రూ.52,000 లాభం వచ్చింది' అని అన్నారు. ఇదే సమయంలో కుంభమేళా వివరాలను యోగి వెల్లడించారు. ఒక్క తొక్కిసలాట ఘటన తప్పితే 45 రోజుల్లో ఏకంగా 66 కోట్ల మంది భక్తులు సంతోషంగా మేళాకు వచ్చి వెళ్లారు. ఒక్క నేరం జరగలేదు. మహిళలపై వేధింపులు, కిడ్నాప్, దోపిడీ, హత్య ఘటన ఒక్కటి కూడా జరగలేదు అని అన్నారు.

**వేల కోట్లు పెడితే లక్షల కోట్ల వ్యాపారం..**

కుంభమేళాకు ఏర్పాట్లు, రక్షణ, భద్రత తదితరాల కోసం అయిన మొత్తం ఖర్చు రూ.7,500 కోట్లు. 200కుపైగా రోడ్లను వెడల్పు చేశాం. 14 ఫ్లైఓవర్లు కట్టాం. 9 అండర్‌పాస్‌లు నిర్మించాం. 12 కారిడార్లను సిద్ధంచేశాం. దీంతో పలు రంగాల్లో మొత్తంగా ఏకంగా రూ.3 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది. హోటల్ రంగంలో రూ.40,000 కోట్ల వ్యాపారం జరిగింది. ఇక ఆహారం, నిత్యావసరాల విభాగంలో రూ.33,000 కోట్లు, రవాణారంగంలో రూ.1.5 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది.

## ఇండియాను 'హిందియా' గా మార్చే ప్రయత్నం..

## కేంద్రంపై నటుడు కమల్‌హాసన్ ఫైర్



త్రిభాషా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య గత కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. ఈ వివాదంపై తాజాగా 'మక్కల్ నీది మైయం పార్టీ అధ్యక్షుడు, నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందియా గా ప్రయత్నం జరుగుతోందంటూ ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు. అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నికల్లో మెజారిటీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మనందరం ఇండియా గురించి ఆలోచిస్తుంటే వారు మాత్రం హిందియా గురించి ఆలోచిస్తున్నారని కేంద్రంలోని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. డీలిమిటేషన్, భాషా అంశాలపై బుధవారం తమిళ పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ అభ్యర్థించారు. ఈ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

## మహిళ చేతి గాజు చోరీకి డీఎంకే నేత యత్నం..




చెన్నై: ప్రతిజ్ఞ సందర్భంగా మహిళ చేతికి ఉన్న గాజును దొంగిలించేందుకు ఒక నేత ప్రయత్నించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికార పార్టీపై విమర్శలు వెల్లువెత్తాయి. తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కూనూర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని డీఎంకే సభ్యులు హిందీకి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా 25వ వార్డు డీఎంకే కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఒక మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. ఆమె చేతికి ఉన్న గాజు బయటకు తీసేందుకు, చోరీకి ప్రయత్నించాడు. గమనించిన ఆ కౌన్సిలర్ పక్కన ఉన్న సభ్యురాలు పలుమార్లు అతడ్ని వారించింది. కాగా, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. అధికార డీఎంకే పార్టీపై ఆయన మండిపడ్డారు. 'కూనూర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని 25వ వార్డు డీఎంకే కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, హిందీ వ్యతిరేకత ముసుగులో గాజు దొంగిలించారు. దొంగలను, డీఎంకేను ఎప్పటికీ వేరు చేయలేం' అని ఆరోపించారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో డీఎంకేపై విమర్శలు వెల్లువెత్తాయి. హిందూ సాంస్కృతి, మతపరమైన అంశాలను ద్రవిడ ఉద్యమం దొంగిలించిందని ఒకరు విమర్శించారు. 'ద్రవిడులు దొంగలు. హిందూ దేవాలయాలు, సంగీతం, నృత్యం, సాహిత్యం ద్రావిడ కళగా మారాయి. తిరువల్లువ నాయనార్‌ను కూడా దొంగిలించారు. మతేతర పండుగగా పొంగల్ మారింది' అని ఒకరు ఆరోపించారు. కాగా, డీఎంకేలో నైతికత లోపించిందని, ఆ పార్టీ నేతలు అవినీతిపరులని మరొకరు విమర్శించారు. మిగతా పార్టీల నేతలు పది శాతం మాత్రమే మహిళలతో తప్పుగా ప్రవర్తిస్తే, డీఎంకేలో 90 శాతం మంది ఇలా దారుణంగా ప్రవర్తిస్తారని ఆరోపించారు. పార్టీ సభ్యురాలి పట్ల ఆ నేత అనుచితంగా ప్రవర్తించడంపై డీఎంకే ఎంపీ కనిమొళిని ఒకరు ప్రశ్నించారు. 'మహిళల చేతులతో ఆడుకునే వారి చేతులు నరకాలి. ఎలాంటి భయం లేకుండా బహిరంగంగా స్త్రీ చేయి పట్టుకునే ధైర్యం అతడికి ఎలా వచ్చింది?' అని మండిపడ్డారు.

## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..



**లక్నో:** లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీకి కోర్టు ఫైన్ విధించింది. స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు నమోదైంది. అయితే, ఈ కేసు విచారణలో భాగంగా రాహుల్ గాంధీ లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది. కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు. రాహుల్ తీరుపై ఏసీజేఎం న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.200 ఫైన్ విధించారు. ఇదే కేసులో ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు.

## పండుగ వేళ ప్రయాణికులకు గుడ్ న్యూస్..



హోలీ పండుగను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ రంగులు జల్లుకుంటూ ఎంతో సంతోషంగా దీనిని జరుపుకుంటారు. ఈ పండుగ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పారు. ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటన విడుదల చేశారు. దీని వల్ల సులభంగా ట్రైన్ టికెట్లు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ ఏ ఏ రూట్లలో ఈ స్పెషల్ ట్రైన్స్ ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. హనుమకొండ జిల్లాలోని కాజీపేట మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట మీదుగా ఢిల్లీ హజరత్ నిజాముద్దీన్ కు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ నడిపించనున్నారు. 07707 నెంబర్ తో గల రైలు ఈ నెల 6, 12, 16వ తేదీల్లో చర్లపల్లిలో రాత్రి 8.45 గంటలకు బయలుదేరి నిజాముద్దీన్‌కు 8,14,18వ తేదీల్లో తెల్లవారుజామున 1. 30 గంటలకు చేరుకుంటుందని ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 14, 18వ తేదీల్లో 07708 నెంబర్ గల రైలు హాజరత్ నిజాముద్దీన్‌లో తెల్లవారుజామున 3.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుందని తెలిపారు. కాజీపేట, రామగుండం, మంచిర్యాల జిల్లా, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రపూర్, నాగపూర్, రాణి కమలపాటి, బీనా, ఝాన్సీ, అగ్రకాంట్, పాల్వాల్ రైల్వే స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. ఈ ట్రైన్‌లో సెకండ్ ఏసి, థర్డ్ ఏసీ స్లీపర్ బోగీలో ఉంటాయి.

# మీనాక్షి మార్క్..

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు వెళ్లాయి. మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తరవాత.. నిర్వహించబోతున్న తొలి సమీక్ష సమావేశాలు కావడంతో వీటికి ప్రాధాన్యం ఏర్పడింది.అటు గాంధీభవన్‌కు చాలామంది నేతలు క్యూకడుతున్నారు. ఎమ్మెల్యేలు ఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను ఈ నెల 10లోగా పార్టీ ప్రకటించాల్సి ఉంది. వీటికి సంబంధించి పెద్దసంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు, తమ పనితీరును వివరించేందుకు నేతలు గాంధీభవన్ చుట్టూ తిరుగుతున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపింది. ఆ మేరకు కాంగ్రెస్‌లో పదవుల భర్తీ ఉంటుందని నేతలు చెబుతున్నారు. ప్రధానంగా మాల, మాదిగ వర్గాల నేతలకు ఎమ్మెల్సీ టికెట్లు, నామినేటెడ్, మంత్రి పదవుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ప్రాధాన్యమిస్తారని ప్రచారం జరుగుతోంది. అటు తమకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రెండు సామాజిక వర్గాల నేతలు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం.మాల, మాదిగలకు సంబంధించి.. ఒక వర్గానికి అవకాశమిస్తే మరో వర్గానికి ప్రభుత్వ సలహాదారు లేదా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సర్దుబాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఇక బీసీలకు ఎమ్మెల్సీ టికెట్లలో రెండు ఇవ్వాలని ఈ వర్గాల నేతలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ఏయే వర్గాలకు అవకాశం ఇస్తారనేది తెలుతుంది.ఇటు మిగిలిన సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పు కూడా ఈ నెల 20లోగా పూర్తవుతుందని నేతలు అంచనా వేస్తున్నారు. పార్టీ పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలపై ఆయా నేతలపై మీనాక్షి నటరాజన్ చర్చించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచే ఆమె ఫోకస్ చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు



నిర్వహించనున్నారు. దీని తర్వాత జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కార్యకర్తలతో భేటీ కావాలని భావిస్తున్నట్లు గాంధీ వర్గాలు చెబుతున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ స్థాయిలో జరగడంతో వాటిపై తొలుత దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అయితే ఓటు బ్యాంక్ చెదిరిపోకుండా ఉంటుందన్నది హైకమాండ్ ఆదేశాలు. ఆ విధంగా ఆమె అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది.రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తర్వాత మీనాక్షి నిర్వహిస్తున్న ఫస్ట్ సమీక్ష సమావేశాలు ఇవే. నేతలు సైతం వీటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరో ఐదు ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. పెద్ద సంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు నేతలు సైతం సిద్ధమవుతున్నవారు.దీని తర్వాత సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారనే వార్తలు లేకపోలేదు. పీసీసీ కార్యవర్గ కూర్పు ఈ నెల 20లోగా పూర్తి అవుతుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నామినేటెడ్ పదవుల్లో పెండింగ్ లో ఉన్నవాటిని భర్తీ చేయడానికి జిల్లాలవారీగా ఈనెల 10లోగా అర్హులను గుర్తించాలని ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. దీనిపై ఇన్‌ఛార్జి మంత్రులు ఆయా వివరాలు సేకరిస్తున్నారు. మొత్తానికి పార్టీ బలోపేతంపై చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు మీనాక్షి నటరాజన్.నామినేటెడ్ పదవుల్లో మిగిలిన వాటిని భర్తీ చేయడానికి జిల్లాల వారీగా ఈ నెల 10లోగా అర్హులను గుర్తించాలని.. ఇన్‌ఛార్జి మంత్రులకు పీసీసీ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది. వారు ఆ వివరాలు సేకరిస్తున్నారు.

# చంద్రబాబు మనుషులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని చెప్పిన వారు ఈ నీరు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రంగనాయకసాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పంట ఎండిపోతుందని తాను విజ్ఞప్తి చేయగా, తన విన్నపం మేరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తోందని విమర్శించారు. అధికారంలో ఎవరు ఉన్నా ప్రజలకు నష్టం చేయకూడదని హితవు పలికారు. కాళేశ్వరం అంతా బాగుందని, మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే ఒక బ్లాక్‌లో మాత్రమే పిల్లర్ కుంగిపోయిందని చెప్పారు. కానీ గోరంతను కొండంత చేసి బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోందని, ఇప్పటికైనా పెండింగులో ఉన్న పంట కాలువలను పూర్తి చేయాలని సూచించారు.

కాంగ్రెస్ చేతగానితనం, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బీజేపీ పక్షపాత ధోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది



అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదు, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు అని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ నీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ ప్రాజెక్టులు కడితే.. రేవంత్ అసమర్ధత, చంద్రబాబు కుట్రలతో కేంద్రంలోని బీజేపీ ఆ ప్రాజెక్టుల డీపీఆర్‌లను వెనక్కి పంపింది. నిన్న చంద్రబాబు "కాళేశ్వరం మంచిది.. నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు" అని అన్నారు. అయితే, 2018 జూన్ 13న చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలో "కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు "కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని" అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

ఒక్క కాళేశ్వరమే కాదు, వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచితే దాన్ని వ్యతిరేకిస్తూ లేఖ రాసారు. పాలమూరు ఎత్తి పోతల, డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి చంద్రబాబు లేఖ రాసారు. చంద్రబాబు సీఎం కాగానే తెలంగాణకు చెందిన ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్‌లు కేంద్రం నుంచి వాపస్ వస్తున్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, చంద్రబాబు కేంద్రంలో తన పలుకుబడి ఉపయోగించి డీపీఆర్‌లు వాపస్ వచ్చేలా చేసిండు. రేవంత్ రెడ్డికి బీజేపీని ప్రశ్నించే తెగువ లేదు, తెలివి లేదు. ఈయన చంద్రబాబును ఎదిరించి ప్రాజెక్టులు సాధిస్తారా, అక్రమ ప్రాజెక్టులను ఆపగలుగుతాడా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

**వరంగల్ :** రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య సవాళ్లు, వార్నింగులు సహజమే.. అయితే అక్కడ పరిస్థితి డిఫరెంట్‌గా కనిపిస్తోంది. తలతిక్క వేషాలు వేస్తే ఊరుకునేది లేదు. నా అనుచరులను డిస్టర్బ్ చేస్తే సహించేది లేదు.. ఇది ఓ ఎమ్మెల్యే తన సొంత పార్టీ నేతకు బహిరంగంగా ఇచ్చిన వార్నింగ్. ఈ వార్నింగ్ తో ఆ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. దీంతో పార్టీలో ఏం జరుగుతోందో అంటూ చర్చలు మొదలయ్యాయి. ఇంతకీ ఈ మాస్ వార్నింగ్ ఇచ్చిందెవరు..? ఆయనకు ఎందుకని అంత కోపం వచ్చింది?ఓరుగల్లు రాజకీయాలలో ప్రత్యర్థి పార్టీల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాలు సహజం. కానీ ఓ ఎమ్మెల్యే మాత్రం తన సొంత పార్టీ నాయకునికి బహిరంగంగా వార్నింగ్ ఇచ్చి పొలిటికల్ సర్కిల్స్ లో హీట్ పెంచారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదని బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. కీలక సంస్థల ప్రధాన కార్యాలయాలు , వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ పశ్చిమ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆశావహులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 15 మంది నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. హనుమకొండ డీసీసీ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డిల మధ్య టికెట్ పోరు రసవత్తరంగా సాగింది. వరంగల్ పశ్చిమలో తనకు టికెట్ ఇవ్వకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బహిరంగంగానే జంగా రాఘవరెడ్డి తన అసంతృప్తి వెళ్ళగక్కారు.అయితే చివరకు అధిష్టానం జంగా రాఘవరెడ్డిని కాదని నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. డీసీసీ పదవి విషయంలోనూ గతంనుండే జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి ల మధ్య వర్గ పోరు నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో నాయిని రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో జంగా రాఘవరెడ్డి సైలెంట్ అయ్యారు. పార్టీకి డామేజ్ జరగద్దని భావించిన అధిష్టానం జంగా రాఘవ రెడ్డికి పామ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్



నామినేటెడ్ పదవి కట్టబెట్టింది.ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి అనుచరులు గత కొద్ది రోజుల నుండి సోషల్ మీడియా వేదికగా పార్టీకి నష్టం కలిగేలా ప్రచారం సాగిస్తున్నారట. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారట. గత పది ఏళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేకున్నా అందరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నాడని తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీకి సేవ చేశారని మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారట. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కారణంగా జంగాకు టికెట్ ఇవ్వలేదని మరోసారి అవకాశం ఇస్తామని హైకమాండ్ బుజ్జగించిందని..అందుకే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ సేవల గ్రూపులో ప్రచారం చేస్తున్నారట.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రచారం చేయడమే కాకుండా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ కేడర్ను రెండు వర్గాలుగా చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని నాయని అనుచరు? చెప్పుకుంటున్నారు. జంగాకి ఎమ్మెల్సీ పదవి వస్తే మళ్లీ కాంగ్రెస్ క్యాడర్ రెండుగా చీలిపోతుంది అని ఇద్దరి మధ్య ఆధిపత్య పోరులో పార్టీ మనుగడకే మోసం వస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.గత ఎన్నికలకు ముందు సైతం జంగా రాఘవరెడ్డి టిఆర్ఎస్ నేతలకు అమ్ముడుపోయారని కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రయత్నించారని నాయని రాజేందర్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సైతం సొంత పార్టీ అభ్యర్థి అయిన నాయిని రాజేందర్ రెడ్డి ఓటమి కోసం టిఆర్ఎస్ అభ్యర్థితో చేతులు కలిపాడని ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే పార్టీని సర్వనాశనం చేస్తాడని జంగా రాఘవరెడ్డి పై తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతున్నారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.కాజీపేట పరిధిలోని కొంతమంది నాయకులు జంగా రాఘవరెడ్డి అనుకూలంగా ప్రచారం చేస్తుండడంతో విషయం తెలుసుకున్న నాయని తీవ్రంగా ఫైర్ అయ్యారు. టిఆర్ఎస్ తో చేతులు కలిపి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్ కేడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని జంగా రాఘవరెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. అంతేకాకుండా తనకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై తన వెనుక గోతులు తీస్తున్నారని దుయ్యబట్టారు. ల్యాండ్ కబ్జాలు, సెటిల్మెంట్లు లేకుండా ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో తిరిగి దందాలు మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని.. ఇలా చేస్తే సహించేది లేదని జంగా రాఘవరెడ్డి అనుచరులకు బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు.మొత్తమ్మీద ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి మధ్యలోని వర్గపోరు, ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బహిరంగంగా జంగా రాఘవరెడ్డి, అతని అనుచరులకు వార్నింగ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరగబోతుందోననే ఉత్కంఠ మొదలైంది.

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం



**కరీంనగర్:** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారు. మేజిక్ ఫిగర్ చేరుకోక పోయినా బీజేపీ అభ్యర్థికి వచ్చిన 78 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ముందు వరుసలో నిలిచారు. కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కన్నీటి పర్యంతమై వెళ్లిపోయారు. కాగా, రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్‌టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు.

## ప్రతిపక్షం కమలమేనా?

-మొదటిపేజీ తరువాయి

ముందుకొచ్చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రధాని నరేంద్రమోదీ పట్ల నమ్మకంతో ఈ తీర్పు వచ్చిందన్నారు సంజయ్. ఈ గెలుపు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. ఇది మామూలు విజయం కాదన్నారు. దేశ వ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీ పట్ల నమ్మకంతో ఉన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఈ తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆనాడు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారన్నారు కేంద్రమంత్రి సంజయ్. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీ ఛార్జ్ గుర్తుంచుకున్న ఉపాధ్యాయులు కొమరయ్యను గెలిపించారని తెలిపారు. హేళన చేసిన వారందరీ చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారన్నారు.బండి సంజయ్ చెప్పిన పాయింట్‌లో కీలకమైనది ఉద్యోగులకు పన్ను మినహాయింపు. ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే కనిపించింది. ఇది ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉపాధ్యాయులంతా ఆ పన్ను పరిధిలో వారే కావడం బీజేపీకి కలిసొచ్చింది. మొన్నటికి మొన్న ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు పన్ను సడలింపు కలిసి వచ్చిందని కొందరు ఆ పార్టీ నేతలు బలంగా చెప్పారు కూడా. ఇక్కడా అలాంటి ఫలితమే పునరావృతమైందిఇక్కడ బీజేపీ గెలిచిందని చెప్పడం కంటే.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడుతున్నాయని అంటున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే నార్త్ తెలంగాణలో బీజేపీ తన జోరును కొనసాగించింది. అసెంబ్లీ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జోరు కొనసాగించింది. ఒకప్పుడు అక్కడ బీఆర్ఎస్ చాలా బలంగా ఉండేది. ఇప్పుడు చతకిలపడిపోయింది. ఇలాంటి ఫలితాలు వస్తాయని ముందుగానే కారు పార్టీ భావించి, ఎన్నికల నుంచి తప్పుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు. తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు. ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట. టీచర్ ఎమ్మెల్సీపై అధికార కాంగ్రెస్ పెద్దగా ఫోకస్ చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన జీవో 317 పై వ్యతిరేకంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నాయి. బీజేపీ గెలుపు వెనుక ఇది కూడా ఓ కారణమని అంటున్నారు. ఈ విషయంపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. న్యాయ నిపుణులతో మంతనాలు చేస్తోంది. కొద్దిరోజుల్లో ఈ అంశం కూడా ఓ కొలిక్కి వచ్చే అవకాశముంది. జరుగుతున్న పరిణామాలు, ఫలితాలు చూస్తేంటే ఉత్తర తెలంగాణలో బీజేపీ క్రమంగా పాగా వేస్తుందనే చెప్పాలి.

## మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్న సన్మానించిన కాలనీవాసులు..



**రాజేంద్రనగర్,మార్చి 05** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేశానని మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.బుధవారం డివిజన్ తిరుమల గార్డెన్ కాలనీ వాసులు గడిచిన 5 సంవత్సరాల కాలంలో వారి కాలనీలో జరిగిన అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.రానున్న కాలంలో చేయవలసిన అభివృద్ధిపై ప్రణాళికతో చేర్పించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీల గెలుపు స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**కాంగ్రెస్,బీఆర్ఎస్ లకు కాలం చెల్లింది**

**భవిష్యత్తు బిజెపిదే,కష్టపడితే విజయం మనదే**

**టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి పిలుపు**



**టేక్మాల్,మార్చి05 (సూర్య రేఖ)** కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లిందని భారతీయ జనతా పార్టీ టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్దిరాములు అన్నారు. సమాజంలో కీలక పాత్ర పోషించే గురువులు, పట్టభద్రులు బిజెపికి అఖండ విజయాన్ని అందించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తు బిజెపిదేనని,పార్టీ కోసం కష్టపడి పని చేస్తే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం తథ్యం అన్నారు. ఎమ్మె ల్సీల గెలుపును స్ఫూర్తిగా తీసుకొని గ్రామాలలో ముందుకు సాగాలని సూచించారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్,బిఆర్ఎస్ లు తెలంగాణ ప్రజలకు చేసిన మోసాలను ఎండగట్టాలని,ప్రజలకు అందుబాటులో ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను విరివిగా ప్రచారం చేయాలని,డబుల్ ఇంజన్ సర్కారు ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

# నామినేటెడ్ పోస్టులపై నేతల ఆశలు..

**మెదక్,మార్చి05(సూర్యరేఖ)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన అధికార పార్టీ నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి.ఏళ్ల నుంచి పార్టీ కోసం,ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన నాయకులు,సీనియర్ కార్యకర్తలు పదవులు ఆశిస్తున్నారు.వీరితో జిల్లాలో నియమిత పదవులు భర్తీ చేయనున్నారు.పదేళ్ల అనంతరం పార్టీ అధికారంలోకి రావడంతో చాలా ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకున్న పలువురు నేతలు పదవులు ఆశిస్తున్నారు.

**నియమిత పదవులు ఇవే..**

జిల్లాలో మెదక్,రామాయంపేట,పాపన్నపేట, చేగుంట, తూప్రాన్,నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటితో పాటు మెదక్,కౌడిపల్లి, రామాయంపేట,నర్సాపూర్ ఆత్మ కమిటీలు ఉన్నాయి.ఇవే కాకుండా జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాత ఆలయం,శివ్వంపేట మండలం చాకరిమెట్ల అభయ ఆంజనేయస్వామి ఆలయం, సికింద్లాపూర్ నరసింహస్వామి,కౌడిపల్లి మండలం తునికి నల్లపోచమ్మ,రామాయంపేట మహంకాళి,నిజాంపేట మండలం చల్మెడ తిరుమలనాథ స్వామి,నర్సాపూర్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ పాలకవర్గాలను భర్తీ చేయాల్సి ఉంది.ఇతర ఆలయాలకు డైరెక్టర్ పదవులు ఉన్నాయి.వీటితో పాటు ఇతర నామినేటెడ్ పోస్టులపై దృష్టి సారిస్తున్నారు. నామినేటెడ్ పదవుల భర్తీపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ,ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి దామోదర్




రాజనర్సింహ గతేడాది అక్టోబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు.కానీ ఇంతవరకు చేపట్టకపోవడంతో పార్టీ శ్రేణులు నిరాశలో ఉన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటన వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.

**తీవ్ర పోటీ..**

ఇప్పటి వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పదవిని మాత్రమే కట్టబెట్టారు.వీటి డైరెక్టర్ పదవులతో పాటు జిల్లా వ్యవసాయ మార్కెట్,ఆత్మ కమిటీలు, ఆలయాల ఛైర్మన్,వైస్ ఛైర్మన్,డైరెక్టర్ పదవులకు తీవ్ర పోటీ నెలకొంది.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి చేసిన కృషి..సీనియారిటీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు.

# సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాత

రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు పిఠాపురం సంస్థానా న్ని పరిపాలించిన వారిలో చివరి వాడు. సాహిత్య చక్రవర్తి, కళా ప్రపూర్ణ, సాహిత్య పోషకులు, డాక్టర్ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దర్ 1907–1948 పిఠాపురం సంస్థానా ధీదులుగా ప్రసిద్ధులు. ఆయన 1885, అక్టోబర్, 5 న మంగాయ మ్మ, రావు వేంకట మహీపతి గంగాధర రామారావు దంపతులకు జన్మించాడు. ఐదు సంవత్సరాల వయసు వచ్చే సమయానికి తండ్రి మరణించాడు. అప్పుడు గంగాధర రామారావు దత్తపుత్రుడు వారసు డు కాదని, రాజ్యాధికారం తనదే అని కోర్టుకు ఎక్కాడు. ఈ వ్యాజ్యం ఎక్కువ రోజులు నడిచి చివరకు విజయలక్ష్మి ఆయననే వరించింది. ఈ వ్యాజ్యం కోర్టులో ఉన్నంత కాలం, అనంతరం ఆయన మైనారి టీ తీరేవరకు ఈ సంస్థానం కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అధీనంలో ఉంది. ఈ సమయంలో ఆయన మద్రాసు లోని న్యూయింగ్టన్ కళాశాలలో ఉండి విద్యాభ్యాసం చేశాడు. ఈ సమయంలోనే సంస్కృతం, తెలు గు, కన్నడం, తమిళం, ఆంగ్ల భాష లను నేర్చుకుని ఈ ఐదు భాషలలో ఉత్తమ గ్రంథాలను పఠించాడు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కవిత్వం చెప్పగలిగే నేర్పును సంపా దించాడు. తర్వాత నూజివీడు సంస్థానాధిపతియైన రాజా వెంకట రంగయ్యప్పారావు ప్రథమ పుత్రిక అయిన ఆండాళమ్మను 1906, ఏప్రిల్ 2 న వివాహం చేసు కున్నాడు. వంశాచారమును బట్టి ఆండాళమ్మ అత్తింటికి వచ్చిన వెంటనే చిన్నమాంబా దేవిగా తన పేరును మార్చుకున్నది. తర్వాత 1907, ఫిబ్రవరి 19 న పిఠాపురం సంస్థానపు సింహాసనాన్ని అధిష్టిం చాడు. 1948లో సంస్థానాలు, జమీందారీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఇతడు పిఠాపురం మహారాజుగా వెలుగొందాడు. ఆయనకు చిన్న మాంబా దేవి ద్వారా మొదట 1910లో గంగాధర రామారావు అనే పుత్రుడు జన్మించాడు. తర్వాత వారికి సూర్యారావు అనే కుమారుడు, మంగయమ్మ, భావ యమ్మ, సీతాదేవి, కమలాదేవి అనే కుమార్తెలు కలిగారు. ఆయన కుమార్తె సీతాదేవి బరోడా సంస్థాన పు మహారాణి అయ్యింది. రాజా సూర్యారావు గారు 79 సంవత్స రాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు. ఆయన తన తండ్రిచేత స్థాపించ బడిన పిఠాపురం హైస్కూలు, కాకినాడ కాలేజీలను అమితమైన ధనం వెచ్చించి అభివృద్ధి చేసి దక్షిణ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలు మరొకటి లేదని పించాడు. కాకినాడ కాలేజీని ఫస్ట్ గ్రేడ్‌గా ఉద్ధరించి ఎన్నో భవనాలను కట్టించాడు. ఆ కాలేజీలో చదివే స్త్రీలకు, పేద విద్యార్థులకు ఉచితం గా చదువు చెప్పాడు. అంతే కాకుండా పట్టభద్రులై విదేశాలకు వెళ్లి, ఉన్నతవిద్య పొందగోరే వారికి సంపూర్ణ ధనసహాయం చేశాడు. పిఠాపురం హైస్కూలులో హరిజన విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నెలకొల్పి దానికయ్యే వ్యయాన్ని అంతా తానే భరించా డు. వారికి ప్రైవేటు టీచర్లను కూడా ఏర్పరిచి అనేకమందిని వృద్ధిలోనికి తీసుకు వచ్చాడు. రాజమండ్రి లోని వీరేశలింగోన్నత పాఠశాల ఆయన పోషణతోనే నడిచింది.



రఘుపతి వేంకటరత్నం నాయుడు ప్రేరణతో కాకినాడలో బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరాన్ని, అనాథ శరణాల యాన్ని ఏర్పాటు చేశాడు. రాణీ చిన్నమాంబాదేవి కోరికపై కాకినాడ లేడీస్ క్లబ్‌కు 40 ఎకరాల స్థలాన్ని ఇచ్చాడు. రాణీ ఆధ్వర్యంలో పిఠా పురంలో ఘోషా స్కూలును నడిపాడు. 1920 ప్రాంతములో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు పిఠాపురం సందర్శించి నప్పుడు ఇతడు సుమారు లక్షరూపాయలు పారితోషికంగా ఇచ్చాడు. ప్రాచ్య, పాశ్చాత్య విద్యలను సమదృష్టితో గౌరవించి వాటి అభివృద్ధికై ఎంతో ధనాన్ని వెచ్చించాడు. ఆయన ఔదార్యము తోనే తెలుగు దేశము లోని ఆనాటి ప్రతి సాహిత్య సంస్థ అభివృద్ధిని చెందింది. ఆంధ్ర భాషాభివర్ధినీ సమాజము, విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలకు విశేషమైన ధన సహాయం చేశాడు. జయంతి రామయ్య స్థాపించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తును ప్రోత్సహించి సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణానికి కారకుడైనాడు. అంతే కాకుండా ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిషత్తు ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి ముద్రించారు. ఆయన సాహిత్య ప్రపంచానికి చేసిన సేవ అంతా ఒక ఎత్తు, సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి, ప్రచురణకు పాటుపడటం ఒక ఎత్తు. 1911, మే 12 న జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో జయంతి రామయ్య పంతులు నిఘంటు నిర్మాణానికి చేసిన ప్రతిపాదన విని, ఆ నిఘంటు నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం భరించడానికి సంసిద్ధుడైనాడు. ఆ ప్రకటనకు సభలోని వారంతా ఆనంద పడ్డారు. జయంతి రామయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన నిఘంటువుకు "శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు" అని నామకరణం చేశారు. ఈ నిఘంటు నిర్మాణానికి కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రి, తంజనగరము తేవప్పెరు మాళ్ళయ్య, పురాణపండ మల్లయ్య శాస్త్రి, పేరి పాపయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణ శాస్త్రి, పిశుపాటి చిదంబర శాస్త్రి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, దర్భా సర్వేశ్వర శాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి, ప్రయాగ వేంకటరామ శాస్త్రి, అమలాపురపు విశ్వేశ్వర శాస్త్రి, బులుసు వేంకటే శ్వర్లు, చిలుకూరి వీరభద్ర శాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, చెఱుకుపల్లి అప్పారాయ శాస్త్రి, ఇంద్రగంటి సూర్య నారాయణ శాస్త్రి, చిలుకూరి విశ్వనాథ శాస్త్రి, ఆకుండి వేంకట శాస్త్రి, ఓలేటి సూర్యనారాయణ శాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, పన్నాల వేంకటాద్రిభట్ట శర్మ, దివాకర్ల వేంకటావధాని మొదలైన పండితులు పాటుపడ్డారు. పిఠాపుర సంస్థాన చరిత్రలో రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు కాలం స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు. ఆయన సంస్థానం లో ఆస్థాన పండితులుగా శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి (తర్కశాస్త్రం), తాతా సుబ్బరాయ శాస్త్రి (వ్యాకరణం), చిలుకూరి నారాయణ శాస్త్రి, వేదుల సూర్యనారాయణ శాస్త్రి, గుదిమెళ్ల వేంకట రంగాచార్యులు (విశిష్టాద్వైతము), వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి (వేదం), దెందుకూరి నరసింహ శాస్త్రి (వేదాంతం), తుమురాడ సంగమేశ్వర శాస్త్రి (సంగీతం) మొదలైన దిగ్దంతులు ఉండేవారు. ఈ పండితుల సహకారంతో ఆయన ప్రతి యేటా పీఠికాపుర సంస్థాన విద్వత్పరీక్షల పేరుతో విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో శాస్త్ర పరీక్షలు నిర్వ హించి, ఉత్తీర్ణులైన వారిని కానుకల తో సత్కరించేవాడు. ప్రబంధ రచనలో కూడా పోటీలు నిర్వహించే వాడు. ఆనాటి సుప్రసిద్ధ పండితులు ఎందరో ఈ పరీక్షలలో బహూకృతులైనవారే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, వేంకట రామకృష్ణ కవులు ఆయన ఆస్థాన కవులుగా ఉన్నారు. వీరు కాక చిలకమర్తి లక్ష్మీనరసింహం, కందుకూరి వీరేశలింగం, టేకుమళ్ళ అచ్యుత రావు, దేవగుప్తాపు భరద్వాజము, పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి, శొంఠి భద్రాద్రి రామ శాస్త్రి, వేంకట పార్వతీశ కవులు, దాసరి లక్ష్మణకవి, వేదుల రామచంద్రకీర్తి, శ్రీరాం వీరబ్రహ్మకవి, మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి, కూచి నరసింహము, నడకు దుటి వీరరాజు మొదలైన ఎందరో కవులు ఆయన చేత సన్మాన సత్కారాలనుఅందు కున్నారు. 1929, జనవరి 29 న మద్రాసు గవర్నరు వెల్లింగ్టన్ ప్రభువు ఆయనకు మహారాజా అనే బిరుదును ఇచ్చి గౌరవించాడు.1938, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు గౌరవ డి.లిట్. పట్టాను ప్రదానం చేశారు.1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించారు. రాజా సూర్యారావు గారు 79 సంవత్సరాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు.

# గుర్తింపులేని హీరోలు

హృదయంలో ఊటగా ఎగిసిపడిన ఆనంద తరంగాలు చిరునవ్వు రూపంలో బయట పడతాయి. మనకు నచ్చిన వారితో మనసారా నవ్వడం ఓ అద్భుత అవకాశం. పకపక నవ్వితే నోటి దుర్వాసన వస్తుందేమో అంటూ వెనక్కి తగ్గడం సహజంగానే జరుగుతుంది. నోటి దుర్వాసన, పంటి అపరిశుభ్రతల మూలంగా పౌరసమాజంలో ముందుకుపోలేక, వెనక్కి తగ్గలేక సందిగ్ధంలో మునిగిపోతుంటాం. నోటి పరిశుభ్రత, దంతాల ఆరోగ్య పరిరక్షణలకు మనం తగు జాగ్రత్తలు తీసుకోవడం, దంత లేదా నోటి అనారోగ్యం కలిగితేనే డెంటిస్టును లేదా దంత వైద్యున్ని సంప్రదిస్తాం. వైద్య వృత్తిలో తగు ప్రాధాన్యం లేని దంత వైద్యుల సేవలను సమాజం తగు రీతిలో గుర్తించలేదు. అలాంటి దంత వైద్యులు అజ్ఞాత హీరోల వలె సమాజంలో "అన్‌సంగ్ హీరోల" వలె విలువైన సేవలను అందిస్తున్నారు. నోరు, దంతాలు, చిగుర్ల ఆరోగ్య పరిరక్షణలో అవిశ్రాంత సేవలను అందిస్తున్న డెంటిస్టుల అమూల్య సేవలను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 06 మార్చిన "జాతీయ దంత వైద్యుల దినోత్సవం" లేదా "నేషనల్ డెంటిస్ట్ డే"ను పాటించడం 2013 నుంచి ఆనవాయితీగా మారింది. దంతాలు, చిగుర్లు, నోటి పరిశుభ్రత కొరవడితే పలు రకాలైన అనారోగ్యాలు కలగడం, పంటి నొప్పులు బాధ పెట్టడం జరిగినపుడు దంత ఆరోగ్య పరిరక్షణ, నోటి పరిశుభ్రత, చిగుర్ల ఆరోగ్యం లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం, తొలి దశలోనే రోగనిర్ధారణ చేయడం, చికిత్సలు, ముందు జాగిరత్తలు లాంటి అతి విలువైన సేవలను డెంటిస్టులు కల్పిస్తున్నారు. నోటి, దంత ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన, వ్యాధుల నివారణ, దంత అనారోగ్యాల చికిత్సలు, కాస్మటిక్ డెంటిస్టరీ, సంపూర్ణ ఆరోగ్య సిద్ధి లాంటి లక్ష్యాలను ఛేదించడంలో దంత వైద్యులు అంకితభావంతో అమూల్య సేవలను అందిస్తున్నారు. నిత్యం రెండు సార్లు ఉదయం/ రాత్రి నిద్రకు ముందు దంతాలను సాఫ్ట్ బ్రష్‌తో శుభ్రం చేసుకోవడం, ఆహార ఆహారానికి మధ్య ఏ రకమైన ఆహారం తీసుకోకపోవడం, దంతాల్లో ఆహారం చిక్కుకోకుండా జాగ్రత్త పడడం లేదా చిక్కుకున్న వాటిని శుభ్రం చేసుకోవడం నాలుకను శుభ్రం చేయడం, తిన్న తర్వాత నోటిని జాగ్రత్తగా శుభ్రం చేసుకోవడం లేదా నీటితో పుక్కిలించి ఉంచేయడం, ప్రతి 3 లేదా 4 మాసాలకు ఒకసారి టూత్ బ్రష్‌ను మార్చి వేయడం, ఓరల్ సెక్స్‌లో తగు రక్షణ తీసుకోవడం, ఆడుతున్న సమయాల్లో మౌత్ గార్డ్‌లను వాడడం, గర్భవతులు తప్పనిసరిగా ప్రసవానికి ముందు దంత వైద్యుల సలహాలు తీసుకోవడం, ఏడాదికి రెండు పర్యాయాలు దంత వైద్యులను సంప్రదించడం, పోషకాహారం తీసుకోవడం, ఉచిత దంత వైద్య శిబిరాలను నిర్వహించడం, కృతజ్ఞతాపూర్వకంగా కానుకలు అందజేయడం, డెంటిస్టు వద్దకు వెళ్లడానికి ప్రణాళికలు వేసుకోవడం, విద్యాలయాల్లో అవగాహనలు కల్పించడం లాంటి కార్యక్రమాలను జాతీయ దంత వైద్యుల దినం వేదికగా చేయవచ్చు. ప్రతి ఏట 09 ఫిబ్రవరిన అంతర్జాతీయ దంత వైద్యుల దినం కూడా పాటించుట జరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో దంత వైద్యం నవ్య టెక్నాలజీలను ఆకళింపు చేసుకొని చికిత్సా పద్దతుల్లో విప్లవాత్మక మార్పులకు లోనవుతున్నది.

## సామాజిక సేవకుడు దాసరి శ్రావణ్ కుమార్ కు క్రేజీ స్టార్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



**మందమర్రి,మార్చి05(సూర్యరేఖ)**మందమర్రి పట్టణంలోని పోలీసు స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ,మరో వైపు సామాజిక సేవా రంగాల్లో స్వచ్ఛందంగా వివిధ రకాల సేవలు అందిస్తూ,పట్టణంలో మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు గుర్తింపు తెచ్చుకున్న దాసరి శ్రావణ్ కుమార్ కు క్రేజీ స్టార్ట్ ఆఫ్ ది ఇయర్–2025 అవార్డు దక్కింది. పట్టణంలోని సింగరేణి పాఠశాలలో క్రేజీ స్టార్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో స్పోర్ట్స్,వైద్యం,విద్య,ఆరోగ్యం,సోషల్ సర్వీస్,వివిధ రంగాలలో చురుకుగా పని చేసి,సేవాభావం గల వ్యక్తులను గుర్తించి వారికి ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో మందమర్రి క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ 2025 అందజేశారు.ఈ సందర్భంగా సోషల్ యాక్టివేట్ సోషల్ సర్వీస్ చేయడంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న దాసరి శ్రావణ్ కుమార్ ను అకాడమీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా హెూం గార్డు దాసరి శ్రావణ్ మాట్లాడుతూ..ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు.తనలో శక్తి ఉన్నంత వరకు పోలీసుస్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూనే,సమాజంలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొని నా వంతు సహాయాన్ని పేదలకు అందించే విషయంలో ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు.అవార్డు అందజేసిన క్రేజీ స్టార్స్ అకాడమీ వారికి,సేవా కార్యక్రమాల్లో సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భేరి ఈశ్వర్,కవి గాయకులు ఓయూ జేఏసీ నేత డాక్టర్ దరువు ఎల్లన్న,కవి గాయకులు డాక్టర్ తీన్మార్ రవి,మ్యూజిక్ డైరెక్టర్ రౌడీ హరీష్, యూట్యూబ్ ఫోక్ స్టార్స్ వెరీ ఈశ్వర్,ప్రజా కవి గాయకులు అంతడపుల నాగరాజు, ఉప్పులేటి నరేష్,యూట్యూబ్ స్టార్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కిస్మత్ పూర్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బండ్లగూడ,మార్చి 05** కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.మల్లేష్ రాజ్ తెలిపారు.ఈ శిక్షణ పరిధిలోని విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు సరస్వతీ విద్యాపీఠం,భవాని కాలనీ,సిరి ఎంక్లేవ్,శ్రీనివాస ఎంక్లేవ్,ధాత్రి లేఅవుట్, ఆనంద్ నగర్,కృష్ణానగర్,శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్,పోచమ్మ టెంపుల్,వికాస్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## సామాజిక సేవకుడు దాసరి శ్రావణ్ కుమార్ కు క్రేజీ స్టార్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



**మందమర్రి,మార్చి 05(సూర్యరేఖ)** పట్టణంలోని పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ,మరో వైపు సామాజిక సేవా రంగాల్లో స్వచ్ఛందంగా వివిధ రకాల సేవలు అందిస్తూ, పట్టణంలో మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు గుర్తింపు తెచ్చుకున్న దాసరి శ్రావణ్ కుమార్ కు క్రేజీ స్టార్ట్ ఆఫ్ ది ఇయర్–2025 అవార్డు దక్కింది.పట్టణంలోని సింగరేణి పాఠశాలలో క్రేజీ స్టార్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో స్పోర్ట్స్,వైద్యం,విద్య, ఆరోగ్యం సోషల్ సర్వీస్, వివిధ రంగాలలో చురుకుగా పని చేసి,సేవ భావం గల వ్యక్తులను గుర్తించి వారికి ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో మందమర్రి క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ 2025 అందజేశారు.ఈ సందర్భంగా సోషల్ యాక్టివేట్ సోషల్ సర్వీస్ చేయడంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న దాసరి శ్రావణ్ కుమార్ ను అకాడమీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా హెూం గార్డు దాసరి శ్రావణ్ మాట్లాడుతూ...ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు.నాలో శక్తి ఉన్నంతవరకు పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూనే, సమాజంలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొని నా వంతు సహాయాన్ని పేదలకు అందించే విషయంలో ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు.అవార్డు అందజేసిన క్రేజీ స్టార్స్ అకాడమీ వారికి,సేవా కార్యక్రమాల్లో సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భేరి ఈశ్వర్,కవి గాయకులు ఓయూ జేఏసీ నేత డాక్టర్ దరువు ఎల్లన్న,కవి గాయకులు డాక్టర్ తీన్మార్ రవి,మ్యూజిక్ డైరెక్టర్ రౌడీ హరీష్, యూట్యూబ్ ఫోక్ స్టార్స్ వెరీ ఈశ్వర్,ప్రజా కవి గాయకులు అంతడపుల నాగరాజు, ఉప్పులేటి నరేష్,యూట్యూబ్ స్టార్స్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 6 మార్చి 2025

# దోమల నివారణకు అన్ని చర్యలు చేపడతాం.





**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మార్చి 05 (సూర్యరేఖ)** దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చిల్కానగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ చెరువులో వేసే కార్యక్రమం,డ్రోన్ తో చెరువులో దోమల నివారణకు స్ప్రే చేయించే కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...గుర్రపు డెక్కచెత్త కారణంగా విపరీతంగా పెరిగిన దోమల వల్ల బస్తి, కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.బుధవారం ఎంటమాలజీ అధికారులతో పర్యవేక్షించి,గుర్రపు డెక్క తీయడంతో పాటు ఆయిల్ బాల్స్ ను,డ్రోన్ ద్వారా దోమల నివారణకు రసాయనాల పిచికారి చేయడం జరుగుతుందని అన్నారు.లార్వా పెరుగుదల దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగినదని ఆయన తెలిపారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని చెరువులలో గుర్రపు డెక్కన్ తొలగించాలని,దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడిన ప్రతిఫలమే ఈరోజు ప్రతి చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించే ప్రక్రియ నిరంతరం జరుగుతుందని అన్నారు. చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు,ఎల్బీనగర్ జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ రజని, ఏఈ.నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి, వి.బి.నరసింహ,కోకొండ జగన్,చేర్యాల శ్రీనివాస్,ఎండి మహమ్మద్,మాస శేఖర్, అల్లిబిల్లి మహేందర్,సకినాల ప్రసాద్,ముధం శ్రీనివాస్ యాదవ్,ఫోటో బాలు,ఎండీ.షఫీ, బాలేందర్,సుందర్,నర్సింగ్ నేత, శ్యామ్, జిల్లాల ప్రవీణ్,మార్క శీను ,ఆటో బాలు,మహిళా నాయకురాలు, సైనాజ్, సత్యవతి, శారద,తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





**ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మార్చి05(సూర్యరేఖ)** మల్లాపూర్ లోని స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి మహిళలకు ఉప్పల్ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఒక స్త్రీ తన ఇంటితో పాటు సమాజాన్ని దేశాన్ని అభివృద్ధి చేస్తుందని,స్త్రీలు ప్రతి రంగంలో అగ్రస్థానంలో నిలిచే మంచి నిర్వాహకులుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారని తెలిపారు,మహిళలు నిరంతరం శ్రమిస్తూ విశ్రమించరని స్త్రీల వలన భావితరాలకు శిక్షణ రక్షణ కలుగుతాయని అన్నారు. అనంతరం స్నేహ మహిళా మండలి ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, యాదవ్,శ్రీశైలం యాదవ్ బోదాసు నరేష్, చంద్ర శేఖర్, మురళి రణమ, చంద్రం మహిళ మండలి అధ్యక్షురాలు మదన, సుజాత, భారతి,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు..




**ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,మార్చి05 (సూర్యరేఖ)** వేసవిలోనూ నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ముందుస్తుగా కావాల్సిన ఏర్పాట్లను చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.డివిజన్ పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నట్టుగా చెప్పారు.బుధవారం ఉప్పల్ డివిజన్ లో 100 కె.వి. విద్యుత్ ట్రాన్సుఫార్మర్ ను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ ప్రారంభించారు.సరఫరాను ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరాతో తీవ్ర అసౌకర్యానికి గురైతున్న ఉప్పల్ హిల్స్ వాసులకు కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో 100 కె.వి. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు.దీంతో కాలనీలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్,గోవింద్ కుమార్,స్వామి,అబ్బయ్య, తుమ్మల దేవి రెడ్డి,గురిగి సత్తయ్య,తొంట శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, టి.విజయ్ సింగ్,ఎస్.రామస్వామి, డి.యాదగిరి, ఏం.మురళి, టి మల్లేష్,కే.మధు,రాము, కే.బీరయ్య, ఏంరాములు మహేష్,లావణ్య,సరిత, సుమ,తదితరులు పాల్గొన్నారు.

## మిలియన్ మార్చ్ డేను జయప్రదం చేద్దాం..

**టీయూజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి..**




**రామాయంపేట్,మార్చి 05 (సూర్యరేఖ)** గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డేను జయప్రదం చేయాలని టియుజేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు.దీనికి సంబంధించిన కరపత్రాన్ని రామాయంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ...2011 మార్చి 10న సీమాంధ్ర దోపిడీ పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తిన రోజని, తెలంగాణ ప్రజలు తెగించి తెగువతో పోరాడారని తెలిపారు.తెలంగాణ ఉద్యమ అకాంక్షలను,ఉద్యమకారుల గోడును మాజీ సీఎం కెసిఆర్ విస్మరించి తెలంగాణను విధ్వంసం చేశాడని మండి పడ్డారు.టియుజేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.250 గజాల ఇంటి స్థలం, రూ.30 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, ఉద్యమకారుల జెఎసి ఎర్ర దుర్గం పంబాల శ్రీనివాస్, జేఏసీ రాష్ట్ర నాయకులు తుల్జరెడ్డి,లక్ష్మి కాంతమ్మ, పి.లక్మీ,అన్వర్ పటేల్,టియూకేవి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద యాదగిరి,డోలక్ యాదగిరి, గంగారాం,పి.శ్రీనివాస్,నర్సగల్ల పెద్దస్వామి,చర్చల చంద్రన్న ప్రసాద్,కొమ్ము శంకర్,తాళ్లపల్లి ఎల్లం,కె. రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి ముందుకు వచ్చిన దాతలు..

**ఔదార్యం చాటుకున్న సంకల్ప పౌండేషన్..**



**రామయంపేట,మార్చి05 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణానికి చెందిన ఓ నిరుపేద వధువు శరణ్య బిందు వివాహానికి దాతలు ముందుకు వచ్చారు.రామయంపేట పట్టణంలోని దుర్గమ్మ బస్తిలో ఉంటున్న నిరుపేద కుటుంబం అయిన వధువు శరణ్య బిందు,వివాహానికి గాను పట్టణానికి చెందిన దాతలు సంకల్ప పౌండేషన్ ఆధ్వర్యంలో రూ.17 వేలు,క్వింటల్ బియ్యాన్ని అందజేశారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన శరణ్య బిందు,అమ్మమ్మ లలిత తన వంతు సహాయంగా కొంత డబ్బు సమకూర్చగా ఈ విషయాన్ని సంకల్ప ఫౌండేషన్ సభ్యులు తెలుసుకొని తాము కూడా అండగా ఉంటామని ముందుకు వచ్చారు.ఇందులో భాగంగా రూ.17 వేలతో పాటు గజవాడ నాగరాజు క్వింటల్ బియ్యాన్ని అందించారు.నిరుపేద కుటుంబాలకు సంకల్ప పౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గజవాడ నాగరాజు,ఎస్.కె అహ్మద్,చింతల యాదగిరి,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,మార్చి05(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన మాసుల బాలయ్య (70)బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో దయ హృదయంతో స్పందించి వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటినాగరాజు,యూత్ అధ్యక్షులు మావురం రాజు,తాడెం మల్లేశం,మాసుల శివకుమార్,మాసుల కృష్ణ,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..




**నిజాంపేట,మార్చి5(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో బుధవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.పల్లెలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులకై రూ.5 లక్షల నిధులు మంజూరు చేయడంతో రోడ్డు పనులను పూర్తి చేసామని,సీసీ రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నీలం కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.

# టమాటాలో నూతన వంగడాల రూపకల్పన పై అంతర్జాతీయ వర్క్ షాప్










**రాజేంద్రనగర్,మార్చి05** పర్యావరణ మార్పులు,వైరస్ తెగుళ్లు,చీడపీడలను తట్టుకునే గుణంతో పాటు అధిక దిగుబడి, నాణ్యతనిచ్చే నూతన టమాట రకాల రూపకల్పన పై శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా హైదరాబాదులో అంతర్జాతీయ వర్క్ షాప్ నిర్వహించారు.అధిక దిగుబడిని ఇవ్వడంతో పాటు పరిశ్రమలకు అనుగుణంగా ఉండే ప్రాసెసింగ్ టమాటా హైబ్రిడ్ రకాలు రూపొందించినట్లయితే ఎగుమతికి అవకాశాలు పెరుగుతాయని,తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని అంతర్జాతీయ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.వేసవికాలంలో టమాటాని ఎక్కువగా నష్టపరిచే సూది పురుగును తట్టుకోవడంతోపాటు ఎల్లో లీఫ్ కర్ల్ వైరస్ తెగులు అలాగే 42 డిగ్రీలను మించి ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ మంచి దిగుబడి ఇచ్చే రకాలను రైతులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు.ఇటువంటి నూతన రకాల అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రంలో అలాగే దేశంలో సైతం టమాటో కొరతను కచ్చితంగా తగ్గించవచ్చని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ఉత్పాదకత సాధించాలంటే కేవలం హైబ్రిడ్లే శరణ్యమని ఆయన తెలిపారు.ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్పీడ్ బ్రీడింగ్, బయోటెక్నాలజీ,సంకర రకాల అభివృద్ధిపై పరిశోధనలు ముమ్మరం చేస్తున్నామని ఈ సందర్భంగా అంతర్జాతీయ సదస్సులో వివరించారు. వచ్చే రెండు సంవత్సరాల లోపే టమాటా హైబ్రీ రకాలు రైతులకు అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.వైరస్ ను తెగుళ్లను అలాగే అధిక వేడిని తట్టుకునేందుకు అవసరమైన ఇప్పటికే జన్యులను ఆవిష్కరించి,టమాటా రకాల్లో జొప్పించామని వాటిని త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా టమాటా రైతులకు అందుబాటులో తీసుకొస్తామని తైవాన్ దేశంలోని అంతర్జాతీయ కూరగాయల పరిశోధన కేంద్రం టమోటా బ్రీడింగ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ అసఫ్ ఐబీసీజ్ తెలిపారు. అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ టమాటో అభివృద్ధిపై కీలక ఉపన్యాసం చేసిన ఆయన పలు నూతన ఆవిష్కరణలపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టమాట సాగు చేస్తున్న రైతులు వైరస్ తెగుళ్లు,టమాటో సూది పురుగు అలాగే ఆకుమాడు తెగులు సమస్యలతో దిగుబడి నాణ్యతను కోల్పోతున్నారని, వాటిని తట్టుకునే రకాలు ప్రపంచ కూరగాయల పరిశోధన సంస్థ దగ్గర ఉన్నాయని, వాటిని రైతులకు త్వరలోనే అందజేస్తామని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కూరగాయలపై సాగుతున్న వివిధ దేశాల పరిశోధన ఫలితాలను శాస్త్రవేత్తలకు ఈ సదస్సులో వివరించారు. అనంతరం హైదరాబాద్ పరిసరాల్లోని శంషాబాద్ తో సహా వివిధ మండలాల్లో సాగులో టమాట రకాలను పరిశీలించి రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.తెలంగాణ రాష్ట్రానికి,అలాగే భారతదేశానికి లాభసాటి సాగులో కావాల్సిన టమాటా వంగడాలు అలాగే ఇప్పటివరకు సాధించిన పరిశోధన ఫలితాలను కాన్ఫరెన్స్ జనరల్ సెక్రెటరీ, వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పిడిగం సైదయ్య ఈ అంతర్జాతీయ వర్క్ షాప్ లో ప్రజెంట్ చేశారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ రాజశేఖర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, అంతర్జాతీయ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసన్, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్, మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య,ప్రపంచ కూరగాయల కేంద్రం సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ వై. శ్రీనివాస్ రెడ్డి,యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# టీజీవో భవన్ లో ఉమెన్స్ డే వాల్ పోస్టర్ విడుదల..







**హైదరాబాద్ జిల్లా టీజీవో మహిళా కమిటీ నియామకం..**

**హైదరాబాద్,మార్చి 05 (సూర్యరేఖ)** టీజీవో భవన్ లో టీజీవో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఉమెన్స్ డే వాల్ పోస్టర్ - 2025 విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.శ్యామ్,లు హాజరయ్యారు. కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షులు ఎంబి.కృష్ణ యాదవ్ అధ్యక్షత వహించగా కార్యదర్శి ఏమే ఖాదర్,అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న,లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ మహిళలు అన్నిరంగంలో ముందుండాలని,జిల్లా మహిళా విభాగాన్ని ఏలూరు శ్రీనివాసరావు బుధవారం ప్రకటించారు.హైదరాబాద్ జిల్లా మహిళా భాగం చైర్పర్సన్ ఇంజులారెడ్డి,కన్వీనర్ డాక్టర్ సునీత జోషి, వైస్ చైర్ పర్సన్ చంద్రజ్యోతి,కేపీ జయ,నీరజారెడ్డి, కో కన్వీనర్ గా డాక్టర్ అమరావతి యాదవ్,జి.పావని, ట్రెజరర్ గా వందన,కార్యవర్గ సభ్యులుగా స్రవంతి, ఇందిరా,లను నియమించారు.ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి,జి వెంకటేశ్వర్లు,శోకతు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈవో రాధా కిషన్.





**నిజాంపేట,మార్చి05(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను బుధవారం మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ఎంతవరకు ఉపయోగపడుతుందో ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించేలా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీలత,శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, ఇంతియాజ్ భాను,బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బి - బ్లాక్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కె.శ్రావణి గౌడ్ నియామకం..



**ఉప్పల్,మార్చి 05(సూర్యరేఖ)** అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు మేగీల్ సునీత రావు ఆధ్వర్యంలో మహిళ కాంగ్రెస్ అత్యధిక సభ్యత్వ నమోదు చేశారు.ఈ మేరకు ఓల్డ్ మల్లాపూర్ డివిజన్ కు చెందిన కె.శ్రావణిగౌడ్ ను మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి నియమించారు.ఈ సందర్భంగా శ్రావణి గౌడ్ మాట్లాడుతూ...పార్టీలో పని చేసే వారికి సరియైన న్యాయం జరుగుతుందన్నానికి నా నియామకమే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు.నాకు పదవి రావడానికి సహకరించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ ప్రతిష్ట కోసం శాయశక్తుల కృషి చేస్తానని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాల మేరకు పార్టీ ప్రతిపాదపడతాన్నారు.

## ఎల్ఆర్ఎస్ చెల్లించిన వారికి రాయితీ..



**రామాయంపేట,మార్చి05 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ ఎస్ ప్రవేశపెట్టిన చట్టం ఇంటి స్థలం క్రమబద్ధీకరణ జీవో నెంబర్ 28 ప్రకారం 25% రాయితీ కల్పించనున్నట్లు స్థానిక మున్సిపాల్ ఎం దేవేందర్ తెలియజేశారు.ఈ అవ కాశాన్ని అర్హులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.


## మల్లాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కొల్లూరు సోనీ.



**ఉప్పల్,మార్చి 05 (సూర్యరేఖ)** అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు మేగీల్ సునీత రావు ఆధ్వర్యంలో మహిళ కాంగ్రెస్ అత్యధిక సభ్యత్వ నమోదు చేశారు.ఈ మేరకు మల్లాపూర్ డివిజన్ కు చెందినకొల్లూరి సోనీని మల్లాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సోనీ మాట్లాడుతూ...పార్టీలో పని చేసే వారికి సరియైన న్యాయం జరుగుతుందన్నానికి నా నియామకమే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. నాకు పదవి రావడానికి సహకరించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ ప్రతిష్ట కోసం శాయశక్తుల కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు.

# నేరెళ్ల సీతారాములు అదృశ్యంపై మల్కాజ్గిరి కోర్టులో విచారణ..




**నిజాంపేట,మార్చి05(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన నేరెళ్ల సీతారాములు 2006 విద్యా సంవత్సరంలో హైదరాబాదులోని రామంతపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీర్ రెండవ సంవత్సర చదువుతూ హాస్టల్లో ఉండేవాడు.గత 2006 సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన అనుమాన స్పందన స్థితిలో ఇట్టి హాస్టల్ నుండి నేరెళ్ల సీతారాములు అదృశ్యమైనాడు. అప్పటినుండి నేటి వరకు అతని ఆచూకీ లభించలేదు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో 229/2006 కేసు నమోదు అయింది.కుటుంబ సభ్యులకు తెలవకుండా ఫైనల్ రిపోర్ట్ ఇవ్వకుండా అప్పట్లో ఉప్పల్ పోలీసులు ఆగ మేఘాల మీద ఈ కేసును క్లోజ్ చేసినారు. దీంతో ఈ అదృశ్యంపై అనేక అనుమానాలు ఉన్నాయని, విద్యార్థి కుటుంబ సభ్యులు రాష్ట్ర,జాతీయ మానవ హక్కుల కమిషన్లను ఆశ్రమించారు. అలాగే హైకోర్టును ఆశ్రయించారు.అయినా ఎలాంటి ఫలితం లేదు. హైకోర్టు ఆదేశాలనుసారం ఎల్బీనగర్ లోని కోర్టులో పిటిషన్ వేయడం జరిగింది.ఇక్కడ కేసు కొట్టివేయడంతో మల్కాజ్గిరి జిల్లా కోర్టును ఆశ్రయించడం జరిగింది.విద్యార్థి నేరెళ్ల సీతారాములు అదృశం కేసుపై బుధవారం మల్కాజ్గిరి జిల్లా కోర్టులో జిల్లా జడ్జి విచారణ చేశారు.

## ముల్క కొమురయ్య గెలుపుతో రామంతపూర్ లో బిజెపి శ్రేణుల సంబరాలు..



**ఉప్పల్,మార్చి 05 (సూర్యరేఖ)** కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం నుంచి ఉద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపొందిన సందర్భంగా బుధవారం రామంతపూర్ మెయిన్ రోడ్డు పబ్లిక్ స్కూల్ ఆవరణలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బానసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,సెన్సార్ బోర్డు నెంబర్ ముత్తినేని జగదీష్,బుర్ర రాజేశ్వర్, మేడ్చల్ జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ,మేడ్చల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ తాళ్ల బాలకృష్ణగౌడ్,డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి,ఉలుగొండ నారాయణదాస్, వేముల తిరుపతయ్య, కందగట్ల దయానంద రెడ్డి, ఊరే నాగేష్ గుప్తా,కొండ సతీష్,పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి,కల్మ కళ్ళ లింగం,దర్శనాల సుధాకర్,పబ్బాల రామకృష్ణ,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రభు లింగం,పూనమ్ దుర్వే,జక్కా పర్వతాలు, వెంపటి శ్రీనివాస్,జ్ఞానేశ్వర్, బాలు, అంబటి భాగ్యలక్ష్మి,తాళ్ల మంగ గౌడ్,శీలం సుధా,డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం..

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**అందోల్, మార్చి 05(సూర్యరేఖ)** రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.త్వరలోనే మురికి కాలువలు,మంచినీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి న్యాయం చేస్తామని, గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్,నాగిశెట్టి,మనయ్య,బర్దిపురం వీరన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కల్గొండ రాజు తెలిపారు. రోడ్డు నిర్మాణం చేపట్టడంతో కాలనీ ప్రజలు, బర్దిపురం విట్టల్, రవి,పడమటి శివకుమార్,బర్దిపురం కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ధన్యవాదాలు తెలిపారు.


## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ముత్తారం/పెద్దపల్లి,మార్చి05(సూర్యరేఖ)** ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన రత్న రాజయ్య ఇటీవల మరణించగా ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు రూ.25 కేజీల బియ్యం అందజేసి సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి,సుదాడి సంపత్ రావు,ఎండి రజాక్,రత్న కొమురయ్య,రత్న శంకర్,రత్న నాగరాజు,కలువల మొగిలి,రత్న సమ్మయ్య,రత్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పెళ్ళికానుకగా పదివేల నూట పదహారు రూపాయలు ఇచ్చి ఆదుకున్న

**కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్**



**యాచారం,మార్చి 05(సూర్యరేఖ)** మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామం కిషన్ పల్లి గ్రామానికి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి చెందిన జాపాల పార్వతమ్మ కృష్ణయ్య కూతురు వివాహానికి యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ మేరకు 10 వేల నూట పదహారు రూపాయలు ఇవ్వడం జరిగింది.భవిష్యత్తులో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్,కొప్పల వెంకటేష్ గౌడ్, కంబాలపల్లి సాయిలు, కలకొండ మల్లేష్,జాపాల చంద్రయ్య,కలకొండ పర్వతాలు,బట్టు లింగం ముదిరాజ్,అలంపల్లి వెంకటయ్య,తోకల అశోక్,కుటుంబ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి..

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్.**

**పెద్దపల్లి,మార్చి05(సూర్యరేఖ)**ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల,కిన్నెరసాని బాలుర పాఠశాల,ఉట్నూరు బాలుర పాఠశాల,కొత్తగూడెం బాలుర పాఠశాల,ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు ఆగస్టు 31,2025 నాటికి 09 నుంచి 11సంవత్సరాల లోపు వయసు ఉండాలని,ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుఢ్య పరీక్షలనంతరం చేయబడుతుందని అన్నారు. ఆసక్తి,అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని,ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించా లని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓడిపోయిన తగ్గేది లేదు..



**చేగుంట,మార్చి 05 (సూర్యరేఖ)** ఉమ్మడి మెదక్, నిజామాబాద్,అదిలాబాద్,కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ టీం సభ్యులు,మెదక్ జిల్లా వివిధ మండలాల ఇన్చార్జి సయ్యద్ నవాజుద్దీన్ మాట్లాడుతూ. ఫిబ్రవరి 27న జరిగినటువంటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయినటువంటి హరికృష్ణ నైతికంగా గెలిచారని సయ్యద్ నవాజుద్దీన్ అన్నారు.అదేవిధంగా ఆయన ప్రజల మనసులో ఎప్పుడూ ఉంటారని కొనియాడారు. ఇకముందు కూడా నిరుద్యోగ సమస్యల పైన పోరాటం సాగిస్తారని అన్నారు. ప్రసన్న హరికృష్ణ కార్యకర్తలు ఎక్కడ కూడా అధైర్యాపడవద్దని మనోధైర్యం నింపారు.అలాగే అతన్ని నమ్ముకున్న వ్యక్తుల కోసం భవిష్యత్తులో పోరాటం సాగిస్తారని,అలాగే రాజకీయాల్లో కూడా కొనసాగుతారని తెలియజేశారు. ఉమ్మడి మెదక్, సిద్దిపేట జిల్లాకు సంబంధించిన ఇన్చార్జి డా.జగదీశ్వర్ ఆధ్వర్యంలో పనిచేసిన అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం.

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన.**

**పెద్దపల్లి,మార్చి05(సూర్యరేఖ)**జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు,హిందీ,ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు (5341) మంది హాజరు కావాల్సి ఉండగా, (5154)మంది హాజరు కాగా,(187) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,తొలి రోజు 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని,మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఆర్థిక సహాయం

**చేగుంట,మార్చి 05 (సూర్యరేఖ)** చెగుంట మండలంలోని మక్కరాజిపేట్ కాంప్లెక్స్ లో సిఆర్పిఎస్ గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ నాయక్,శ్రీనివాస్,లు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్ను మూశారు.ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రాంతంలోని వివిధ మండలాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరూ ఏకతాటిపైకి వచ్చి రూ.2 లక్షలు సేకరించారు.ఈ సేకరించిన ఆర్థిక సహాయన్ని రమేష్,శ్రీనివాస్ పిల్లల పేర్ల మీద ఫిక్స్ డిపాజిట్ చేశారు. దానికి సంబంధించిన పత్రాలను బుధవారం వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్



యాదగిరి,మెదక్,సిద్ధిపేట జిల్లా నాయకులు సంపత్,రాజు, సంతోష్ రెడ్డి, వెంకటేశం, రమేష్, యాదగిరి, లచ్చిరం నాయక్,ఎల్లం, కనకయ్య,లు పాల్గొన్నారు.

# డ్రైనేజీ,రోడ్ల సమస్యలను పరిష్కరించాలి





**అధికారులను ఆదేశించిన**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 05** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్లో రోడ్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్లక్ష్యంతోనే రోడ్డు దారుణంగా తయారైందని,సకాలంలో పనులు శ్రద్ధతో చేస్తే ఇలా ప్రజలకు వాహనదారులకు ఇంత పెద్ద రహదారిదారిపై ఇలా ఉండడం ఏంటని ప్రశ్నించారు.వీలైనంత త్వరగా డ్రైనేజ్ వ్యవస్థ మరమత్తు పనులు,రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని జలమండలి,సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్య పునరావృతం కావద్దని ఆదేశించారు. అనంతరం అధికారులతో కలిసి కలిసి పర్యవేక్షించారు.ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం రేణుక, మేనేజర్ వినయ్,నరసింహమూర్తి,రాహుల్ రెడ్డి,జోగి రవి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభుదాస్, మజార్,పురుషోత్తం, రాకేష్, శ్రీకాంత్ రెడ్డి,పాండు యాదవ్,శంకర్,మాలతి, ప్రసాద్, సిద్ధప్ప, రాజు, రఘురెడ్డి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టాలీవుడ్ సినీ నటి నిధి అగర్వాల్ అత్తాపూర్‌లో సందడి చేసింది..

**ఆర్.ఎస్. బ్రదర్స్ 13వ షోరూమ్ అత్తాపూర్ లో ప్రారంభం**




**రాజేంద్రనగర్,మార్చి 05** హరిహర వీరమల్లు,ది రాజా సాబ్ సినిమాల హీరోయిన్ నిధి అగర్వాల్ అత్తాపూర్ లో సందడి చేసింది.అత్తాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ బ్రదర్స్ 13వ షోరూమ్‌ను సినీనటి నిధి అగర్వాల్ ప్రారంభించారు.ఆర్ఎస్ బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. "ఆర్.ఎస్. బ్రదర్స్ ఎల్లప్పుడూ ఫ్యాషన్లో విశ్వసనీయత కలిగి, అత్యుత్తమ ధరలకు వైవిధ్యభరిత మైన వస్త్రాలను అందిస్తోందని అన్నారు.ముఖ్యంగా వివాహ వేడుకలు, రంజాన్ కలెక్షన్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నాయని తెలిపారు.కంచి పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు,డ్రెస్ మెటీరియల్,వెస్ట్రన్ దుస్తులు,బ్రాండెడ్ పురుషుల దుస్తులు, ఎత్నిక్ /సాంప్రదాయ దుస్తులు, పిల్లల దుస్తులు లభిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ బ్రదర్స్ నిర్వహకులు మాట్లాడుతూ. వినియోగదారులకు ఉన్నత స్థాయి సేవలను అందించడంలో ఆర్ఎస్ బ్రదర్స్ ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని తెలిపారు. అత్తాపూర్‌లో 13వ షోరూమ్‌ను స్థాపించడం ద్వారా కస్టమర్లకు మరింత ఉత్తమమైన వస్త్ర ఎంపికలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టీ. ప్రసాదరావు సహా షోరూమ్ నిర్వాహకులు, సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**ఏఐటీయూసీ నాయకులు**

**మందమర్రి,మార్చి05(సూర్యరేఖ)** ఏరియాలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి సివిల్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం ఎర్రజెండా యూనియన్ ఏఐటీయూసీ ద్వారానే సాధ్యమని, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటామని కార్మిక గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,ఏరియా ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్,లు అన్నారు.బుధవారం ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్లో నిర్వహించిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...కార్మిక సంక్షేమం కోసం యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నామని,ఏరియాలోని కార్మిక కాలనీలలో అంతర్గత రోడ్ల సమస్య పరిష్కరించామని తెలిపారు. కాలనీలలో క్వాటర్ల మధ్యలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని వారు తెలిపారు.సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల ప్రమోషన్ లను మార్చి నెల తర్వాత ఇస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు అంశాన్ని,కాంట్రాక్ట్ కార్మికుడు ఒకరోజు విధులకు రాకుంటే వేతనం కట్ చేసే పద్ధతిని మానుకోవాలని సీఅండ్ఎండి బలరాం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రధాన డిమాండ్స్ స్వంత ఇల్లు సాకారం,పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ,తదితర అంశాలు ఈనెలలో సిఎండి ఆధ్వర్యంలో జరుగనున్న స్ట్రక్చర్ సమావేశంలో ప్రధాన సమస్యలపై ఒక అవగాహనకు రానుందని,ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్లు కమిటీ మెంబర్లు స్ట్రక్చర్ సమావేశంలో పాల్గొన నున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటియూసి యూనియన్ కు ఆకర్షితులై పలువురు కార్మికులు స్వచ్ఛందంగా యూనియన్లో చేరిన వారిలో బండి సదానందం,ఎండి సమీయొద్దీన్,జీ.పున్నం,జి శ్రీనివాస్, బి.రాజయ్య,ఎం.నరేష్, బి.వెంకటేష్,బి. శ్రీకాంత్, బి.రవీందర్, బి.గణపతి, సాంబ శివుడు డి. శంకర్ లకు కండువాలు కప్పి యూనియన్ లో సాదరంగా ఆహ్వానించి, వీరికి యూనియన్ లో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,బ్రాంచ్ సహకార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ట్రెడ్స్ మెన్ నాయకుడు టేకుమట్ల తిరుపతి, ఏరియా నాయకుడు ఆంటోని దినేష్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,పిట్ కార్యదర్శులు కలువల శ్రీనివాస్,మర్రి కుమార్,సిహెచ్చి శర్మ, ఓదేలు, పారిపెల్లి సంజీవ్,సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు వెంకటేశ్వర్లు,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతికి నిరంతరం తోడ్పాటు..





**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్,మార్చి 05** మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ వైఎన్ఆర్ గార్డెన్ లో సిరి స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో మాజీ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మహిళా దినోత్సవ గురించి మాట్లాడుతూ. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారన్నారు.ఇది హర్షించదగ్గ విషయమే అయినా అక్కడక్కడ కొన్ని చోట్ల ఆడవారికి జరుగుతున్న అఘాయిత్యాలను,అన్యాయాలను ఎదుర్కొనడానికి మీరు నారిశక్తితో అబలలు కాదు సబలాలుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే మహిళలు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకుని ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ లీడర్ గణేష్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్మెన్ సుష్మ మహేందర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,సిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్లలో చట్టాల గురించి మహిళలకు అవగాహన కార్యక్రమం..

**రామయంపేట,మార్చి 05 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని పి.అంగన్వాడి 7,3,8 సెంటర్లలో భాగంగా మహిళలకు చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మాట్లాడుతూ... బాల్యవివాహాలు బాలికలపై అత్యాచారాలు జెండర్ ఈ క్వాలిటీ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఉండాలని,భేటీ బచావో బేటి పడావో అనే అంశంపై ఆడపిల్లలను చదివించు చదువుతో పాటు సమాన హక్కులు కల్పించాలని వాటి గురించి వివరించారు.సఖి సేవలు వరకట్న వేధింపులు లైంగిక వేధింపులు గురించి డిజేబుల్ సేవల గురించి మహిళలకు వివరించారు.పోక్స్ యాక్ట్ గురించి అత్యవసర సమయంలో మహిళలు బాలికలు ఈ టోల్ ఫ్రీ నెంబర్స్ 181,1098,100 అత్యవసర సమయంలో మాత్రమే ఉపయోగించుకోవాలని, పీసీ పిఎన్డిటీ యాక్ట్ గురించి, స్కానింగ్ డైనోసార్ సెంటర్స్ గురించి వివరించారు. మహిళల అక్రమ రవాణా గురించి ఆన్ సేఫ్ టచ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...సైబర్ క్రైమ్ గురించి,సుకన్య సమృద్ధి యోజన ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.మత్తు పదార్థాల నిర్మూలన సమాజంలో యువత మహిళలు మత్తు పదార్థాలకు గురికాకుండా ఉండేందుకు వాటి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత టీమ్ జెండర్ స్పెషలిస్ట్ నాగమణి,మరియు ఫైనాన్షియల్ లెటర్స్ ఎస్ఎఫ్ఎల్ రమేష్,అంగన్వాడి టీచర్లు శ్యామల సుజాత పద్మ, తల్లిదండ్రులు, మహిళలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

**తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**



**శివంపేట,మార్చి 05 (సూర్యరేఖ)** శివంపేట మండలం బిజిలి పూర్ గ్రామనికి చెందిన నెల్లూరు సాయి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకొన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం,నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జైరాజు ఫాజిల్, సినియర్ నాయకులు పోచయ్య,బాల నరసింహులు,మాజీ సర్పంచ్ గొల్ల కృష్ణ,మాజీ సర్పంచ్ ఆంజనేయులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారినికి ఘనంగా సన్మానం..




**మందమర్రి,మార్చి 05(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలో ఎస్టేట్ అధికారినిగా విధులు నిర్వహించి బదిలీపై మణుగూరుకు వెలుతున్న స్వప్నను సింగరేణి ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు.బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంచార్జ్ జిఎం అబ్దుల్ ఖాదీర్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో స్వప్నను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఏరియా ఇంచార్జ్ జిఎం అబ్దుల్ ఖాదీర్ మాట్లాడుతూ...ప్రతి అధికారికి ఉన్నత పదవులు రావడం,విధులు నిర్వహించిన చోటు నుండి వేరొక ఏరియాకు బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు.ఈ సందర్భంగా ఎస్టేట్ అధికారిగా ఏరియాకు ఆమె చేసిన సేవలను కొనియాడారు.అలాగే గోలేటి నుండి మందమర్రి ఏరియాకు ఎస్టేట్ అధికారిగా బదిలీపై విచ్చేసిన నవనీతంకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం. రవీందర్, జనరల్ మేనేజర్ కార్యాలయం,అన్ని గనులు, డిపార్ట్మెంట్ల హెచ్ఓడి,లు, అధికారులు,పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా హౌసింగ్ అధికారి..



**రామాయంపేట,మార్చి 05 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో న్యాక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మండల వ్యాప్తంగా 30 మంది తాపీ మేస్త్రీలకు ఆరు రోజుల పాటు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి బుధవారం జిల్లా హౌసింగ్ శాఖ పీడీ.మాణిక్యం హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై తాపీ మేస్త్రీలు తయారు చేస్తున్న నమూనా నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన శిక్షణ కార్యక్రమంలో తాపీ మేస్త్రీలతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం శిక్షణ తీసుకుంటున్న తాపీ మేస్త్రీలు ప్రభుత్వం ఇచ్చిన కొలతలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు.ఈ ఇండ్ల నిర్మాణాలు పకడ్బందీగా నిర్మాణం చేయాలని తాపీ మేస్త్రీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈ యాదగిరి,ఏఈ విద్యాసాగర్,న్యాక్ ఇన్చార్జి రామకృష్ణచారి,డేమాన్ స్టేటర్ ఐలయ్య,తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**శివంపేట,మార్చి05(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పాపమ్మకు వైద్యం కోసం ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి ఎల్ఓసీ పత్రాలు అందజేశారు. అనారోగ్య కారణాలతో నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న బాధితులకు మెరుగైన వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసి చెక్కు మంజూరు అయింది.బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూ.2 లక్షల విలువ చెక్కులను అందజేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వైద్యం కోసం ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

సూర్య

గురువారం 6 మార్చి 2025

# రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవాల కమిటీ నూతన అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం







**రాజేంద్రనగర్,మార్చి 05** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవాలను ఈ యేడాది ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం అన్నారు.బుధవారం ఉత్సవ కమిటీ -2025 సంవత్సరంకు గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ప్రేమావతి పేట్ గ్రామానికి చెందిన ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి శివరాంపల్లి గ్రామానికి చెందిన దాసరి రమేష్,కోశాధికారి రాజేంద్రనగర్ కు చెందిన మంగలారం శ్రీనివాస్,కమిటీ అడ్వైసర్స్ ప్రకటించారు.జయంతి ఉత్సవాల కమిటీ నూతన,అధ్యక్ష కార్యదర్శులను వ్యవస్థాపక అధ్యక్షుడు పోయిల జీవన్ దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నరసింహ, పోతురాజు యాదయ్య,క్యాసారం శంకర్రావు,కోరని దయానంద్,పలుగు చెరువు మహేష్,పచ్చా నర్సింగ్ రావులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సూర్యం మాట్లాడుతూ...రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జయంతి ఉత్సవాలను దళిత సంఘాల సభ్యులతో పాటు జయంతి ఉత్సవాల సలహాదారులను కలుపుకొని వెళ్లి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# సమస్యల పరిష్కారంలో సీపీఎం ప్రత్యేక చొరవ..

**సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్**




**రాజేంద్రనగర్,మార్చి 05** సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు జీఎం గట్టయ్య అధ్యక్షతన మైలార్ దేవులపల్లి డివిజన్ వెంకటేశ్వరకాలనీ, శ్రీరామ్ నగర్ బస్తీలలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అతిథిగా హాజరై బస్తీలలో ఉన్న కాలనీ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 వాగ్దానాలు,ఆరు గ్యారెంటీలను అమలు అవుతున్నాయా లేదా అని,బస్తీలలో ఉన్న సమస్యలపై ఇంటింటికి సిపిఎం పార్టీ పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం కేవలం కొన్ని ఇండ్లకు గృహజ్యోతి,మరి కొంతమందికి గ్యాస్ సబ్సిడీ మాత్రమే నామమాత్రంగా అమలవుతున్నాయని, ఇంకా చాలామందికి ఇందిరమ్మ ఇల్లు,గృహ జ్యోతి,గ్యాస్ సబ్సిడీ,కొత్త రేషన్ కార్డ్స్, మహిళలకు రూ.2500 ప్రతినెల ఏమాత్రం అమలు కావడం లేదన్నారు.చాలా మంది ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు.పనులు పోగొట్టుకొని కార్మికులు, మధ్యతరగతి ప్రజలందరూ ఇబ్బంది పడతారన్నారు.వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం మానేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. వెంకటేశ్వర కాలనీ లోపలికి వెళ్లే మెయిన్ రోడ్డు రోడ్డులో వెళ్తున్న బొడ్రాయి ఉన్న కంటే ముందు ఉన్న చౌరస్తా రోజువారి ప్రైవేటు స్కూల్లో మూడు స్కూల్స్ ఉన్నాయి అదే చౌరస్తాలో రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు .దీంతోపాటు ప్రభుత్వ స్కూల్ కు ఆనుకొని ఉన్న కరెంటు ట్రాన్స్ఫారం చుట్టూ ఫెన్సింగ్ ప్రహరీ గోడ ఏమాత్రం కట్టలేరన్నారు.లేని పక్షంలో ఆందోళన పోరాటానికి సిద్ధమవుతాయని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు మనమ్మ,జిఎం కుర్మయ్య,ఎన్ జంగయ్య,పిసికే భాస్కర్,సిపిఎం పార్టీ నాయకులు జిఎం చైతన్య, మొగులయ్య,లక్ష్మణ్ నాయక్, చెన్నయ్య, లక్ష్మణ్, వెంకటస్వామి, తిరుమలేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సందీపని ప్రభంజనం







**కామారెడ్డి,మార్చి05(సూర్యరేఖ)** తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ సెమిస్టర్ 1,3,5 ఫలితాల్లో సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు.ఎంఎస్టిసిఎస్ మొదటి సంవత్సరం సెమిస్టర్ ఒకటవ విభాగంలో రిమాషమాహిన్ పదికి పది ఎస్ జి పి ఏ ఎన్ జెడ్ సి మొదటి సంవత్సరం సెమిస్టరీ ఒకటవ విభాగంలో మ్యాదరి స్నేహ పదికి పది ఎస్ జి పి ఏ అఫీరా మాలిక్ పదికి గాను 9.84 ఎస్ జి పి ఏ బీకాం తృతీయ సంవత్సరం సెమిస్టర్ ఐదు విభాగంలో పదికి గాను 9.72 ఎస్ జి పి ఏ మార్కులను సాధించారు. యూనివర్సిటీ పరిధిలో మొదటి ర్యాంకును సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, విద్యార్థులు అభినందించారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సందీపని ప్రభంజనం




**కామారెడ్డి,మార్చి05(సూర్యరేఖ)** తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ సెమిస్టర్ 1,3,5 ఫలితాల్లో సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు.ఎంఎస్టిసిఎస్ మొదటి సంవత్సరం సెమిస్టర్ ఒకటవ విభాగంలో రిమాషమాహిన్ పదికి పది ఎస్ జి పి ఏ ఎన్ జెడ్ సి మొదటి సంవత్సరం సెమిస్టరీ ఒకటవ విభాగంలో మ్యాదరి స్నేహ పదికి పది ఎస్ జి పి ఏ అఫీరా మాలిక్ పదికి గాను 9.84 ఎస్ జి పి ఏ బీకాం తృతీయ సంవత్సరం సెమిస్టర్ ఐదు విభాగంలో పదికి గాను 9.72 ఎస్ జి పి ఏ మార్కులను సాధించారు. యూనివర్సిటీ పరిధిలో మొదటి ర్యాంకును సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబా అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్,విద్యార్థులు అభినందించారు.

## విద్యుత్ అవసరాల కనుగుణంగా మౌలిక సదుపాయాలు :

**ఎస్ఇ డి.శ్రీరామ్ మోహన్**

**వినియోగదారులు సిబ్బందికి సహకరించాలి..**

**విద్యుత్తు బిల్లుల బకాయి దారులు వెంటనే చెల్లించండి :**

**డిఈ.రత్నాకర్ రావు**



**రాజేంద్రనగర్,మార్చి 05** వేసవిలో విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఇ డి.శ్రీరామ్ మోహన్ అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్, లక్ష్మీగూడ,శాస్త్రి పురం ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న విద్యుత్తు ఫీడర్ల లోడును విభజించి నూతనంగా ఫీడర్లను ఏర్పాటు ను ఎస్ఇ డి.శ్రీరామ్,డిఈ.రత్నాకర్ రావు,డిఈ ( కన్స్ట్రక్షన్) చంద్రశేఖర్,డిఈ (లైన్స్) చంద్రశేఖర్,డిఈ (ప్రొటెక్షన్) భాస్కర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీరామ్ మోహన్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యుత్తు వినియోగదారులకు నిరంతర,నాణ్యమైన విద్యుత్ అందించాలని సంకల్పంతో నిధుల కొరత లేకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది అన్నారు.రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ కు కనుగుణంగా ప్రతి సెక్షన్లో విద్యుత్తు ఫీడర్లను నూతనంగా ఏర్పాటు చేసి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.వేసవిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలు కల్పించడానికి క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. అనంతరం డిఈ రత్నాకర్ రావు మాట్లాడుతూ... వినియోగదారులు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలకు అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకుంటారన్నారు.విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్న వినియోగదారులు సకాలంలో చెల్లించి సంస్థకు తోడ్పాటు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో గగన్ పహాడ్ సబ్ డివిజన్ ఏడి ఈ. ఈశ్వర్ ప్రసాద్,అసిస్టెంట్ ఇంజనీర్లు రవీందర్, ప్రవీణ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జక్కిడి శివచరణ్ రెడ్డి,గొట్టె గోపాల కృష్ణకు ప్రశంసా పత్రాలు అందించిన అద్దంకి దయాకర్



**రాజేంద్రనగర్,మార్చి 05**గాంధీభవన్ లోని ఇందిరాభవన్ లో జరిగిన యంగ్ ఇండియా కె బోల్ -5 కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ యువజన కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొట్టె గోపాలకృష్ణ యాదవ్ ఉద్యోగాలను ఇవ్వండి - మాదక ద్రవ్యాలను కాదు అనే అంశంపై ప్రసంగించారు. గడిచిన 11 ఏళ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం, డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని,బీజేపీ ప్రభుత్వం పెత్తందారుల కోసం ఏర్పడ్డ సూట్, బూట్,లూట్ సర్కారు అని ధ్వజమెత్తారు.టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,గొట్టె గోపాల కృష్ణకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.గొట్టె గోపాల కృష్ణయాదవ్ ను అద్దంకి దయాకర్ అభినందించారు.



# శ్రీలీల వల్ల 'ధమాకా' ఆడడమేంటి?




మాస్ రాజా రవితేజ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం.. ధమాకా. మిక్స్ టాక్, యావరేజ్ రివ్యూస్‌తో మొదలైన ఈ చిత్రం.. ఎవ్వరూ ఊహించని విధంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఆశ్చర్యపరిచింది. ఐతే టాక్, రివ్యూలు గొప్పగా లేకపోయినా తట్టుకుని ఈ సినిమా అంత పెద్ద విజయం సాధించడానికి ఇందులోని పాటలు, శ్రీలీల గ్లామర్-డ్యాన్సులు ముఖ్య కారణం అనే చర్చ అప్పట్లో జరిగింది. ఇదే మాట ఆ సినిమా రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ దగ్గర ప్రస్తావిస్తే అతను ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. కేవలం హీరోయిన్ గ్లామర్, డ్యాన్సుల వల్ల సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. శ్రీలీల 'ధమాకా' తర్వాత కూడా చాలా సినిమాలు చేసింది కదా.. వాటిలోనూ అందంగా కనిపించింది, అదిరిపోయే డ్యాన్సులూ వేసింది.. మరి అవన్నీ హిట్టయ్యాయా అని అతను ప్రశ్నించాడు. ఏ సినిమా అయినా బాగా ఆడిందీ అంటే అందుకు ప్రధాన కారణం కథేనని ప్రసన్న కుమార్ అభిప్రాయపడ్డాడు. ఒక సినిమాలో పాటు మహా అయితే 20 నిమిషాలు ఉంటాయని.. ఆ 20 నిమిషాలు ప్రేక్షకులకు మంచి ఫీలింగ్ వస్తే సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. మిగతా రెండు గంటల పాటు కథను ఆసక్తికరంగా నడిపిస్తేనే ప్రేక్షకులు ఎంగేజ్ అవుతారని అతనన్నాడు. కథ బాగుండి అది సినిమాను డ్రైవ్ చేస్తే.. హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులు లాంటివి బోనస్ అవుతాయని.. సినిమా ఇంకా పెద్ద స్థాయికి వెళ్లడానికి తోడ్పడతాయని ప్రసన్న అభిప్రాయపడ్డాడు. అంతే తప్ప హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులతో ఏ సినిమా ఆడదన్నాడు.

# ఒకప్పుడు టాలీవుడ్ లవర్ బాయ్..

## ఇప్పుడేమో సినిమాలకే దూరం..

టాలీవుడ్ నటుడు తరుణ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దిగ్గజ నటి రోజా రమణి, నిర్మాత చక్రపాణి దంపతుల కుమారుడైన తరుణ్ గురించి అందరికీ తెలిసిన విషయమే. బాలనటుడిగా వెండితెరపై తన ప్రస్థానాన్ని ప్రారంభించిన తరుణ్, చిన్న వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టాడు. తెలుగు, తమిళం, మలయాళం అని తేడా లేకుండా అన్ని భాషల్లో నటించి ప్రేక్షకులను మెప్పించాడు. ఇక బాలకృష్ణ ఆదిత్య 369 సినిమాతో పాటు వెంకటేశ్ సూర్య ఐపీఎస్ వంటి చిత్రాలు తరుణ్‌కి బాలనటుడిగా మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. అయితే బాల నటుడిగానే కాకుండా కొన్ని రోజులు క్రికెటర్‌గా రాణించిన తరుణ్ 2000 సంవత్సరంలో నువ్వేకావాలి చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా టాలీవుడ్‌లో స్టార్ నటుడిగా ఎదిగాడు. ఆ తర్వాత 'నువ్వు లేక నేను లేను', 'నువ్వే నువ్వే' వంటి సూపర్ హిట్‌లను అందుకున్నాడు. అయితే కెరీర్‌లో ఎక్కువగా ప్రేమకథా చిత్రాలపైనే దృష్టి సారించిన తరుణ్ లవర్ బాయ్‌ని ఇమేజ్‌ని తెచ్చుకోగా.. మాస్‌లో ఇమేజ్‌లో మాత్రం విఫలమయ్యాడు. దీంతో డిఫరెంట్‌గా ట్రై చేద్దాం అనుకున్న ప్రతిసారి ఆయన పరజయాలు చవిచూశాడు. ఇక చివరిగా ఆయన నటించిన చిత్రం ఇది నా లవ్ స్టోరీ. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ని నమోదు చేసింది. ఇక అప్పటినుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు తరుణ్. ఇక సినిమాలకు దూరమైన తరుణ్ ప్రస్తుతం బిజినెస్ రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది. ఇక సినిమాలు వదిలేసిన తరుణ్ లైఫ్‌లో కూడా ఒక లవ్‌స్టోరీ ఉన్నట్లు తెలుస్తుంది. తరుణ్ నువ్వే కావాలి సినిమా సమయంలో ఒక హీరోయిన్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయ. సినిమా షూటింగ్ సమయంలో వీరిద్దరి మధ్య సన్నిహిత స్నేహం ఏర్పడినట్లు, అది తర్వాత ప్రేమగా మారి విడిపోయే స్థాయికి వచ్చిందని కొన్ని గాసిప్‌లు వచ్చాయి. అయితే, ఈ విషయంపై తరుణ్ లేదా ఆ నటి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సినిమా తర్వాత ఎవరి కెరీర్ వారు చూసుకున్నారని సమాచారం. అయితే తరుణ్ ఆ హీరోయిన్‌ను మర్చిపోయి ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా కాలం పట్టిందని ఇండస్ట్రీలో టాక్.



# అఖిల్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## ఓటీటీకి 'ఏజెంట్'

టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని అఖిల్ నటించిన ఫుల్ యాక్షన్ చిత్రం 'ఏజెంట్'. 2023 ఏప్రిల్ 28న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. సురేందర్ రెడ్డి డైరెక్షన్‌లో తెరకెక్కించిన ఈ మూవీలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. ఇందులో అఖిల్ సరసన సాక్షి వైద్య హీరోయిన్‌గా మెప్పించింది. అయితే అభిమానుల భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రాన్ని రూ . 70 కోట్లతో అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. అయితే ఈ మూవీ విడుదలై దాదాపు రెండేళ్లు కావొస్తోంది. కానీ ఇప్పటివరకు ఓటీటీకి రాలేదు. గతంలో సోనీలివ్‌లో స్ట్రీమింగ్‌కు రానుందని ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాలతో ఓటీటీ రిలీజ్ వాయిదా పడుతూనే ఉంది. గతంలో పలుసార్లు డేట్స్ అనౌన్స్ చేసినప్పటికీ స్ట్రీమింగ్‌కు రాకపోవడంతో అఖిల్ ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే తాజాగా అఖిల్ అభిమానులకు ఎట్టకేలకు ఓ గుడ్ న్యూస్ వచ్చేసింది. తాజాగా ఏజెంట్ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని ఖరారు చేశారు. మార్చి 14వ తేదీ నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుందని వెల్లడించారు. ఈ విషయాన్ని ఓటీటీ సంస్థ సోనీ లివ్ అధికారికంగా ప్రకటించింది. దీంతో అక్కినేని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# బ్యాడ్ డైరెక్టర్స్ గురించి ప్రశాంత్ నీల్



సౌత్ ఇండియాలోనే కాదు బాలీవుడ్ లోనూ చాలా క్రేజ్ ఉన్న దర్శకుల్లో ప్రశాంత్ నీల్ ఒకరు. కెజిఎఫ్ వల్ల ఆయన పేరు మారుమ్రోగిపోయింది. షారుఖ్ ఖాన్ పోటీని తట్టుకుని ఇమేజ్ లేని హీరోతో బ్లాక్ బస్టర్ సాధించడం గురించి అప్పట్లో బోలెడు మాట్లాడుకున్నారు. సలార్ సైతం భారీ విజయం నమోదు చేసుకుని ప్రభాస్ వన్ అఫ్ ది బెస్ట్ గా నిలిచింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్) పనిలో బిజీగా ఉన్న ఈ క్రేజీ డైరెక్టర్ ఇంకో పది నెలల్లో సరికొత్త ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు. ఇక బ్యాడ్ డైరెక్టర్స్ అని ఎవరిని అన్నాడో చూద్దాం. ఇటీవలే ఫిలిం స్టూడెంట్స్ కోసం అక్కినేని అమల నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ప్రశాంత్ నీల్ కొన్ని ఆసక్తికరమైన ముచ్చట్లు పంచుకున్నారు. " సినిమా చూడటం వేరు. తీయడం వేరు. 2014 ఉగ్రంకు ముందు ఇప్పటిదాకా సినిమాలు తీసినవాళ్లంతా బ్యాడ్ డైరెక్టర్స్ అనుకునే వాడిని. ఇండస్ట్రీలో నేనే మార్పు తేవాలని ఫీలయ్యేవాడిని. కానీ సెట్లోకి అడుగు పెట్టి షూటింగ్ స్టార్ట్ చేసి కొంత భాగం పూర్తయ్యాక అసలైన కష్టమంటే ఏంటో తెలిసొచ్చింది. నేను తీసింది పది మంది చూసినా చాలనుకునేవాడిని. టెన్నిస్ లాంటి ఫిలిం మేకింగ్ ని క్రికెట్ అనుకున్నా. పరిశ్రమలో టీమ్ వర్క్ ఉంటేనే విజయం వరిస్తుంది." చూశారుగా ప్రశాంత్ నీల్ తొలినాళ్లలో ఎలాంటి ఆలోచనలతో ఉన్నారో. సాధారణంగా ప్రాథమిక దశలో దర్శకుల ఆచరణలు ఇదే విధంగా ఉంటాయి. మనమే తోప్ అనుకుని కెమెరా, యాక్షన్ అంటూ మెగా ఫోన్ పట్టుకుంటారు. కానీ నీల్ చెప్పిన జీవిత సత్యం వింటే రియాలిటీ ఎంత భయపెట్టేలా ఉందో అర్థమవుతుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,